# విశాలభారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

ఆదివారం, హైదరాబాద్ 14.09.2025 | 24 క్యారెట్లు 11,11.700 | కిలో వెండి 1,43,000 | 29 °C | సంపుటి:3 | సంచిక:257

www.vishalabharati.com






## బిందాస్‌గా

# రేవంత్ సర్కార్..!

- సమస్యల్లో తెలంగాణ కాంగ్రెస్
- ఫీజు రీయింబర్స్‌మెంట్
- గ్రూప్-1 రిక్రూట్‌మెంట్,
- యూరియా కొరత, బీసీ రిజర్వేషన్
- పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల ఇష్యూ
- ప్రభుత్వాన్ని వెంటాడుతున్నాయి
- బీఆర్ఎస్ మాత్రం సైలెంట్
- ప్రజా సమస్యలపై స్పందన లేదు

*తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సమస్యల్లో ఉంది. ప్రజా సమస్యలను పరిష్కరిచడంలో అనేక సమస్యలు ఎదుర్కొంటోంది. ఫీజు రీయింబర్స్‌మెంట్, గ్రూప్-1 రిక్రూట్‌మెంట్, యూరియా కొరత, బీసీ రిజర్వేషన్, పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల ఇష్యూ వంటి సమస్యలు ప్రభుత్వాన్ని వెంటాడుతున్నాయి. ఈ సమస్యలు విద్యార్థులు, ఉద్యోగార్థులు, రైతులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. అయితే వారి కోసం పోరాడి వారి మద్దతు పొందాల్సిన ప్రతిపక్షం బీఆర్ఎస్ మాత్రం సైలెంట్ గా ఉంటోంది.*

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

రాజకీయ అంశాలపై మాత్రమే ప్రకటనలు చేస్తోంది. ప్రజా సమస్యలపై స్పందించడం మానేసింది. తెలంగాణలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనారిటీ విద్యార్థులకు అందించే రీయింబర్స్‌మెంట్ ఆఫ్ ట్యూషన్ ఫీ పథకానికి సుమారు రూ.8,000 నుండి 10,000 కోట్ల డ్యూస్ చెల్లించలేదు. దీంతో ప్రైవేట్ డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ కాలేజీల అసోసియేషన్లు కాలేజీలు మూసివేస్తామని హెచ్చరికలు జారీ చేస్తున్నాయి. మరో వైపు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-1 పరీక్షల్లో ప్రొసీజరల్ ఇర్రెగ్యులారిటీలు, వాల్యుయేషన్ ఎర్రర్స్ కారణంగా తెలంగాణ హైకోర్టు సెప్టెంబర్ 9, 2025న మెయిన్స్ రిజల్ట్స్ , జనరల్ ర్యాంకింగ్ లిస్ట్‌ను క్యాన్సిల్ చేసింది. 2024 ఫిబ్రవరి నోటిఫికేషన్‌లో 563 పోస్టులకు ప్రిలిమ్స్ పూర్తి చేసిన అభ్యర్థుల మెయిన్స్ ఆన్సర్ షీట్లను మాన్యువల్‌గా రీ-ఎవాల్యుయేట్ చేయాలని ఆదేశించింది.దీనిపై నిరుద్యోగుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. 2025 ఖరీఫ్ సీజన్‌లో తెలంగాణలో యూరియా కొరత తీవ్ర సమస్యగా మారింది.ఎక్కడ చూసినా రైతుల క్యూలు కనిపిస్తున్నాయి. రైతులకు సరైన సమాచారం ఇవ్వడంలోనూ ప్రభుత్వం విఫలమయింది. తెలంగాణలో బ్యాక్‌వర్డ్ క్లాసెస్ కోసం 42శాతం రిజర్వేషన్ కూడా సమస్యగా మారింది. కామారెడ్డి డిక్లరేషన్ లో రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చారు.కానీ ఇప్పుడు ఆ హామీని నెరవేర్చలేకపోతున్నారు. ఇక బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లోకి వచ్చిన అంశంలోనూ ప్రభుత్వం ఇక్కట్లు పడుతోంది. స్పీకర్ అక్టోబర్ 31లోపు నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. మేము బీఆర్ఎస్‌లోనే ఉన్నాం, కాంగ్రెస్‌లో జాయిన్ కాలేదు అని ఎమ్మెల్యేలంటున్నారు. అయితే ప్రజల్ని ఎలా మోసం చేస్తారని బీఆర్ఎస్ ప్రశ్నిస్తోంది. సహజంగా కాంగ్రెస్ పార్టీపై వ్యతిరేకత పెరిగితే ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బీఆర్ఎస్, కేసీఆర్‌కు అనుకూలతగా మారాలి. కానీ ప్రస్తుతం బీఆరెస్ పార్టీ పై కానీ, కేసీఆర్ పై కానీ అంతగా సానుకూలత రావడం లేదన్న అభిప్రాయం రాజకీయవర్గాల్లో వినిపిస్తోంది. దీనికి కారణం ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పోరాటం చేయకపోవడమే. ఇటీవల జగదీష్ రెడ్డి కూడా ఇదే చెప్పారు. తాము ఇంకా ప్రతిపక్ష పాత్ర పోషించడం లేదన్నారు. కాంగ్రెస్ కు ఉన్న ఇలాంటి పరిస్థితిని బీఆర్ఎస్

మిగతా 2లో



## ఒక్క నీటి బొట్టు కూడా

# వదులుకోం

- ఢిల్లీలో కృష్ణా జలాల వివాద ట్రిబ్యునల్ విచారణ
- తెలంగాణ తుది వాదనలు వినిపించాల్సి ఉంది
- సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు
- రాజీపడవద్దని స్పష్టమైన ఆదేశాలు
- న్యాయమైన వాటాను సాధించి తీరాలి
- 904 టీఎంసీల నీటి వాటాను సాధించాలి
- ఢిల్లీకి మంత్రి ఉత్తమ్? కుమార్? రెడ్డి

2

*ఈ నెల 23, 24, 25 తేదీల్లో ఢిల్లీలో కృష్ణా జలాల వివాద ట్రిబ్యునల్ విచారణలో తెలంగాణ తుది వాదనలు వినిపించాల్సి ఉన్న నేపథ్యంలో రాష్ట్ర నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులు, న్యాయ నిపుణులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. కృష్ణాలో తెలంగాణ నీటి వాటాల సాధనలో రాజీపడవద్దని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.*

## గ్రూప్-1 పేరుతో

# లక్షలు దండారు



- సిద్దిపేటలో మెగా జాబ్ మేళా
- హాజరైన మాజీ మంత్రి హరీష్ రావు
- గ్రూప్-1 ఉద్యోగాలతో లంచాలు
- సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపాలి
- రాష్ట్రంలో ఏం జరుగుతుందో
- అప్పీల్‌కి పోవడం మూర్ఖత్వం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

గ్రూప్ వన్ పరీక్ష అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి అని మాజీమంత్రి హరీశ్ రావు డిమాండ్ చేశారు. గ్రూప్-1లో ఉద్యోగానికి మంత్రులు, అధికారులు లక్షల రూపాయలు నిరుద్యోగుల వద్ద లంచం డిమాండ్ చేశారని తెలుస్తోంది అని అన్నారు. సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపిస్తే వాస్తవాలు

మిగతా 2లో



# కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రక్షించారు

## ఫిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారం

- టీపీసీసీ చీఫ్ కీలక వ్యాఖ్యలు
- ఏఎన్ఐ వార్తా సంస్థతో మాట్లాడారు
- కేటీఆర్ మాట్లాడే హక్కు లేదు
- బీఆర్ఎస్ హయాంలోనే ఫిరాయింపులు
- బీఆర్ఎస్, బీజేపీ బెదిరింపులు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణలో ఫిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారంపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో ఎమ్మెల్యేల చోరీ అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన ఆరోపణలపై

మిగతా 2లో



## 43 ఏళ్ల అజ్ఞాత

# జీవితానికి తెర

- మోస్ట్ వాంటెడ్ నక్సలైట్
- సెంట్రల్ కమిటీ సభ్యురాలు సుజాతక్క
- ఆమెపై రూ.1 కోటి రివార్డు
- పోలీసుల ఎదుట సరెండర్
- అసలు పేరు పోతుల కల్పన
- గట్టి ఎదురుదెబ్బగా భావిస్తున్నారు
- 1980లలో ఉద్యమంలో చేరారు

2

## ఉరుములు మెరుపులతో

# భారీ వర్షాలు

- కొన్నిరోజులుగా అతిభారీగా వానలు
- వాతావరణ కేంద్ర హెచ్చరికలు జారీ
- జనజీవనం అంతా అల్లకల్లోలం
- రోడ్లన్నిజలమయం అయ్యాయి
- లోతట్టు ప్రాంతాల్లో భారీగా వరద
- రాగల మూడు రోజుల్లో భారీ వర్షాలు
- బంగాళాఖాతంలో అల్పపీడనం
- దక్షిణ ఛత్తీస్గఢ్ ప్రవేశించే అవకాశం

2



# బిందాస్‌గా రేవంత్ సర్కార్..!

మొదటి పేజీ తరువాయి



ఇంకా పూర్తి స్థాయిలో పొలిటికల్ గా బలపడేందుకు ఉపయోగించుకోలేకపోతున్నారు. దానికి కారణం పార్టీ అధ్యక్షుడు ఇంకా బయటకు రాకపోవడం అనుకోవచ్చు. భారత రాష్ట్ర సమితి పదేళ్ల పాటు తిరుగులేని అధికారం అనుభవించిది. తమ చేతి నుంచి జారిపోదనుకున్న అధికారం జారిపోవడంతో నిరాశ నిస్పృహలకు గురైంది. ఇప్పటికీ తేరుకుంటున్న సూచనలు కనిపించడం లేదు. కుటుంబంలో ఎర్పడిన కలహాలు.. కేసీఆర్ ఇంకా బయటకు రాకపోవడం వంటి కారణాలతో బీఆర్ఎస్ నేరుగా ప్రజాభిమానాన్ని పొందలేకపోతోంది. ఇప్పుడు బీఆర్ఎస్ ను కేటీఆర్ నడుపుతున్నారు. అందుకే బీఆర్ఎస్ ప్రతిపక్ష పాత్ర కొత్తగా పోషిస్తోంది. కొత్త మార్గంలో వెళ్తోంది. ఎక్కువగా సోషల్ మీడియాపై దృష్టి కేంద్రీకరిస్తోంది. ఫలితంగా అనుకున్నంత ఎఫెక్ట్ రావడం లేదు.


విశాల భారతి
తెలుగు దిన పత్రిక
ఆదివారం
14.09.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com





vishalabharathi Telugu Daily


## మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసిన మాజీ మేయర్ కావ్య



**హైదరాబాద్:** ఎర్రవల్లి ఫాంహౌస్‌లో మాజీ సీఎం కేసీఆర్‌ను శుక్రవారం ఎమ్మెల్యే మల్లారెడ్డి సమక్షంలో జవహర్‌నగర్ మాజీ మేయర్ కావ్య కలిశారు. జవహర్‌నగర్ కార్పొరేషన్‌ను మాజీ సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే మల్లారెడ్డి సహకారంతో ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. కేసీఆర్ సారథ్యంలో మరోసారి తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



# ఒక్క నీటి బొట్టు కూడా వదులుకోం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

ఇప్పటి వరకు రాష్ట్రానికి కృష్ణా నీటిలో జరిగిన అన్యాయాన్ని సరిదిద్ది, సమర్థవంతమైన వాదనలతో రాష్ట్రానికి దక్కాల్సిన ప్రతి చీటి చుక్క పై హక్కులను సాధించాలని సూచించారు. కృష్ణాలో నికర జలాలైనా, మిగులు జలాలైనా, వరద జలాలైనా తెలంగాణాకు చెందాల్సిన నీటివాటాలో ఒక చుక్క నీరు కుడా వదులుకునేది లేదని స్పష్టం చేశారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు రావాల్సిన న్యాయమైన వాటాను సాధించి తీరాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి న్యాయ నిపుణులను, ఇరిగేషన్? ఇంజనీరింగ్? అధికారులను అప్రమత్తం చేశారు. కృష్ణాలో నికర జలాలైనా, మిగులు జలాలైనా, వరద జలాలైనా సరే.. తెలంగాణాకు చెందాల్సిన నీటివాటాలో ఒక చుక్క నీరు కుడా వదులుకునేది లేదని ముఖ్యమంత్రి అన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 904 టీఎంసీల నీటి వాటాను సాధించుకునేందుకు పట్టుబట్టాలన్నారు. అందుకు అవసరమైన ఆధారాలన్నీ వెంటనే సిద్ధం చేసి న్యాయ నిపుణులకు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ నెల 23, 24, 25 తేదీల్లో ఢిల్లీలో కృష్ణా జలాల వివాద ట్రిబ్యునల్ విచారణలో తెలంగాణ తుది వాదనలు వినిపించాల్సి ఉంది. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం బలమైన వాదనలు వినిపించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. స్వయంగా మంత్రి ఉత్తమ్? కుమార్? రెడ్డి ఢిల్లీకి వెళ్లి ఈ విచారణలో పాల్గొంటారని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ట్రిబ్యునల్? ఎదుట తెలంగాణ ప్రభుత్వం అనుసరించాల్సిన వైఖరిపై శనివారం ఇంటిగ్రేటేడ్? కమాండ్ కంట్రోల్ సెంటర్? లో ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇంతకాలం కృష్ణా నదీ జలాల్లో జరిగిన అన్యాయానికి అడ్డుకట్ట వేసి, మనకు రావాల్సిన ప్రతి నీటి బొట్టును దక్కించుకునేలా సమర్థవంతమైన వాదనలు వినిపించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి న్యాయ నిపుణులకు పలు సూచనలు చేశారు. అందుకు అవసరమైన సాక్ష్యాధారాలన్నీ ట్రిబ్యునల్ కు సమర్పించాలని కోరారు. ఉమ్మడి రాష్ట్రం నుంచి ఇప్పటివరకు కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టులు, నిర్మించ తలపెట్టిన ప్రాజెక్టులు, అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులు, నిర్లక్ష్యంగా వదిలేసిన ప్రాజెక్టుల వివరాలన్నీ ట్రిబ్యునల్? ముందు ఉంచాలని కోరారు. ఉమ్మడి



రాష్ట్రంలో జారీ చేసిన జీవోలు, మెమోలు, డాక్యుమెంటన్నీ సిద్ధంగా ఉంచుకోవాలని, అప్పటి నుంచి ఇప్పటివరకు ఉన్న ప్రాజెక్టుల వివరాలన్నీ ట్రిబ్యునల్ కు అందించాలని చెప్పారు. గత ప్రభుత్వం కృష్ణా జలాల్లో రావాల్సిన నీటి వాటాలను సాధించకపోగా ఏపీకీ 512 టీఎంసీలు కట్టబెట్టి, 299 టీఎంసీల వాటాకు ఒప్పుకొని తెలంగాణకు తీరని అన్యాయం చేసిందని ఈ సందర్భంగా చర్చకు వచ్చింది. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్? 299 టీఎంసీల వాటాకు ఒప్పుకున్న విషయాన్ని ఏపీ ఇప్పుడు ట్రిబ్యునల్? ముందుకు తెచ్చిందని న్యాయ నిపుణులు సీఎంకు వివరించారు.

ఉమ్మడి రాష్ట్రంలో కృష్ణా జలాల వినియోగంలో తెలంగాణ ప్రయోజనాలను పట్టించుకోకపోవటంతో వ్యవహరించటంతో ఈ పరిస్థితి వచ్చిందని ముఖ్యమంత్రి అన్నారు. గడిచిన పదేండ్లలో అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం కృష్ణా జలాల్లో న్యాయపరంగా రావాల్సిన నీటి కోటా సాధించటంలో దారుణంగా విఫలమైందన్నారు. కృష్ణాపై తలపెట్టిన పాలమూరు నుంచి డిండి వరకు ప్రాజెక్టులన్నింటినీ పెండింగ్ ?లో పెట్టిందన్నారు. నీటి వాటాల విషయంలో తీరని ద్రోహం చేసిందన్నారు. దిగువ రాష్ట్రాల హక్కులతో పాటు నదీ వాటాల పంపిణీ న్యాయ సూత్రాల ప్రకారం కొత్తగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రానికి కృష్ణాలో 904 టీఎంసీల నీటి వాటా రావాల్సి ఉందని, అందుకు అనుగుణంగా వాదనలు సిద్ధం చేయాలని సీఎం స్పష్టం చేశారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉదాసీనంగా వ్యవహరించటంతో ఏపీ ప్రభుత్వం కృష్ణా జలాలను అక్రమంగా తరలించుకుపోయిందని, ఆ విషయాన్ని ట్రిబ్యునల్? ముందుకు తీసుకురావాలని సీఎం చెప్పారు. శ్రీశైలం రిజర్వాయర్ నిండకముందే, పోతిరెడ్డిపాడు నుంచి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్? స్కీమ్? ద్వారా రోజుకు పది టీఎంసీల నీటిని ఏపీ మళ్లిస్తుందని, ఇతర బేసిన్లకు తరలించుకుపోతోందని అన్నారు. ఎక్కడపడితే అక్కడ కాల్వల సామర్థ్యం పెంచుకోవటంతో పాటు పట్టిసీమ, పులిచింతల, చింతలపాడు వరకు ఏపీ అక్రమంగా నీటిని తరలిస్తున్న అంశాలన్నీ ఆధారాలతో సహా ట్రిబ్యునల్?కు నివేదించాలని, అందుకు సన్నద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు.

కృష్ణా నీటిని ఏపీ అక్రమంగా మళ్లించటంతో శ్రీశైలం, నాగార్జునసాగర్ తో పాటు పులిచింతల వద్ద ఉన్న జల విద్యుత్తు ప్రాజెక్టులు మూత పడే ప్రమాదం ముంచుకు వచ్చిందన్నారు. తక్కువ ఖర్చుతో ఉత్పత్తయ్యే జల విద్యుత్తు ఉత్పత్తికి విఘాతం కలుగుతోందన్నారు. ఈ విషయాలన్నీ ట్రిబ్యునల్? ఎదుట వాదనలుగా వినిపించాలని సీఎం ఆదేశించారు. కొత్తగా ఏర్పడ్డ రాష్ట్రం కావటంతో తెలంగాణకు రావాల్సిన హక్కులు, నీటి వాటాలను సాధించుకునేందుకు అన్ని అర్హతలున్నాయని సీఎం అన్నారు. సాగునీటి, తాగునీటి అవసరాలతో పాటు మెట్ట ప్రాంతం, కరువు ప్రాంతమైన ఉమ్మడి మహబూబ్?నగర్?, రంగారెడ్డి, నల్గొండ జిల్లాలకు కృష్ణా జలాలు తప్ప గత్యంతరం లేదనే విషయాన్ని ట్రిబ్యునల్ దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. ఇప్పటి వరకు తెలంగాణా ప్రాంతంలో తలపెట్టిన ప్రాజెక్టులు పూర్తి చేయక పోవడం వల్లనే కృష్ణా జలాశయాలను తెలంగాణా వినియోగించుకోలేకపోయిందని గుర్తు చేయాలన్నారు. తెలంగాణ తరపున వాదనలను వినిపించేందుకు ఇదే సరైన అవకాశమని సీఎం అన్నారు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటంతో పాటు, కృష్ణా నదీ జలాల్లో రావాల్సిన వాటాల భవిష్యత్తును దిశానిర్దేశం చేసే వాదనలు కావటంతో ఈ అవకాశాన్ని ఎట్టి పరిస్థితుల్లో జారవిడుచుకోవద్దని సీఎం న్యాయ నిపుణులకు సూచించారు. ఈ సమీక్షలో ఇరిగేషన్? శాఖ మంత్రి ఉత్తమ్? కుమార్? రెడ్డి, సుప్రీంకోర్టు సీనియర్? న్యాయవాది సి.ఎస్. వైద్యనాథన్?, కేంద్ర జలసంఘం మాజీ ఛైర్మన్? కె.వోహ్రా, ఇరిగేషన్? సలహాదారు ఆదిత్యనాథ్? దాస్?,నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్? బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ పాటిల్, ఇ. ఎన్.సి అంజద్ హుస్సేన్, సీఎంవో సెక్రెటరీ మాణిక్?రాజ్, తదితర ఇరిగేషన్? అధికారులు? పాల్గొన్నారు.



## ఉరుములు మెరుపులతో భారీ వర్షాలు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

రెండు తెలుగు రాష్ట్రాల్లో కూడా గత కొన్నిరోజులుగా భారీ నుంచి అతిభారీగా వానలు కురుస్తున్నాయి. ముఖ్యంగా వరుణుడి ప్రతాపంకు సామాన్య జనజీవనం అంతా అల్లకల్లోలంగామారిపోయింది. ఎక్కడ చూసిన కూడా రోడ్లన్నిజలమయం అయిపోయాయి. లోతట్టు ప్రాంతాల్లో భారీగా వరదనీరు వచ్చి చేరింది. ఈ నేపథ్యంలో మరల తెలంగాణ రాష్ట్రంలో రాగల మూడు రోజుల్లో ఒక మోస్తరు నుంచి భారీ నుంచి అతిభారీగా వానలు కురుస్తాయని వాతావరణ కేంద్ర హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా.. పశ్చిమ మధ్య బంగాళాఖాతం దాని సమీపంలోని వాయువ్య బంగాళాఖాతం ప్రాంతంలో కేంద్రీకృతమై ఉన్న అల్పపీడన ప్రాంతం ఇంచుమించు అదే ప్రాంతంలో కొనసాగుతోందని వాతావరణ కేంద్రం తెలిపింది. దీనికి అనుబంధంగా ఉన్న ఉపరితల చక్రవాత ఆవర్తనం సగటు సముద్రమట్టం నుండి 5.8 కి మీ ఎత్తువరకు కొనసాగుతూ ఎత్తు పెరిగే కొద్దీ నైరుతి దిక్కుకు వాలి ఉంది. ఈ అల్పపీడనం రాగల రెండు రోజుల్లో పశ్చిమ వాయువ్యదిశలో కదిలి ఉత్తరాంధ్ర దాని సమీపంలోని దక్షిణ ఛత్తీస్గఢ్ లోకి ప్రవేశించే అవకాశం ఉంది. రుతుపవన ద్రోణి శ్రీ గంగానగర్ రోహతక్ సియోని రాజన్గావ్ అటు నుండి పశ్చిమ మధ్య బంగాళాఖాతం ప్రాంతంలో ఉన్న అల్పపీడన కేంద్రం వరకు కొనసాగుతోంది. అదే విధంగా.. నిన్న పశ్చిమ బంగాళాఖాతం ప్రాంతంలోని అల్పపీడన కేంద్రం నుండి విదర్భ చత్తీస్గడ్ ల మీదుగా దక్షిణ మహారాష్ట్ర వరకు కొనసాగిన ద్రోణి ఈరోజు కూడా అదే ప్రాంతంలో సగటు సముద్రమట్టం నుండి 3.1 నుండి 5.8 కిమీ మధ్యలో కొనసాగుతూ ఎత్తు పెరిగే కొద్దీ నైరుతి దిక్కుకు వాలి ఉంది. దీని ప్రభావంతో రాగల 3 రోజుల్లో తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు రాష్ట్రంలోని చాలా జిల్లాలలో కొన్నిచోట్ల కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ నేపథ్యంలో.. తెలంగాణ రాష్ట్రంలోని కొన్ని జిల్లాలలో భారీ నుండి అతి భారీ వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఆదివారం, సోమవారం రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని తెలిపింది. అన్ని జిల్లాల్లో ఉరుములు మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కి మీ వేగంతో ఈదురుగాలులు తో కూడిన వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కూడా పలు సూచనలు చేసింది. సీఎం రేవంత్ రెడ్డి సైతం అధికారులకు వర్షాలపై అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని పనిచేయాలని ఆదేశాలు జారీచేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రక్షించారు

మొదటి పేజీ తరువాయి



మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. మహేష్ కుమార్ గౌడ్ శుక్రవారం రోజున ఏఎన్ఐ వార్తా సంస్థతో మాట్లాడుతూ... ఎమ్మెల్యేలు పార్టీ మార్పుపై మాట్లాడే హక్కు కేటీఆర్‌కు లేదని విమర్శించారు. ఎమ్మెల్యేల ఫిరాయింపులు బీఆర్ఎస్ హయాంలోనే ప్రారంభమయ్యాయని ఆరోపించారు. ఒక పార్టీ నుంచి మరొక పార్టీకి ఎమ్మెల్యేలు మారడం అనేది వారు అధికారంలో ఉన్నప్పుడే జరిగిందని అన్నారు. అయితే ఇప్పుడు ఎమ్మెల్యేల మార్పు అనేది చాలా భిన్నమైనదని పర్కొన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చివేసేందుకు బీఆర్ఎస్, బీజేపీ బెదిరింపుల నేపథ్యంలో... ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని రక్షించేందుకే ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారని తెలిపారు. ఇక, ఓటు చోరీ గురించి దేశవ్యాప్తంగా నీతులు చెప్తున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ... తెలంగాణలో ఎమ్మెల్యే చోరీ గురించి మాట్లాడటం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు చేసిన కేటీఆర్... ఓ ఫోటోను కూడా షేర్ చేశారు. "రాహుల్ గాంధీ... దయచేసి ఈ చిత్రాన్ని చూడండి. మీరు కాంగ్రెస్ కండువాను గుర్తించగలరా?... ఢిల్లీలో మిమ్మల్ని కలిసిన ఈ బీఆర్ఎస్ నుంచి ఫిరాయించిన ఎమ్మెల్యేలను మీరు గుర్తించారా? బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచిన తర్వాత కాంగ్రెస్‌లో చేరిన ఈ ఎమ్మెల్యేలందరూ ఇప్పుడు పార్టీ మారలేదని, ఇది కాంగ్రెస్ కండువా కాదని చెబుతున్నారు. దీనిని మీరు అంగీకరిస్తున్నారా?. ఇది ఎమ్మెల్యే చోరి కాదా?. ఇది ఓటు చోరి కంటే ఎలా తక్కువ అవుతుంది?. మీ కుట్రకు మీరు సిగ్గుపడటం లేదా?" అని కేటీఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు.

అలాగే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి - బీజేపీల మధ్య స్నేహం ఉందని కూడా కేటీఆర్ ఆరోపించారు. చోటే భాయ్‌కి చీమ కూడా కుట్టకుండా... బడే భాయ్ పార్టీ బీజేపీ పహారా కాస్తుందని ఆరోపణలు చేశారు. రాష్ట్ర ప్రజలకు ఎన్ని సమస్యలొచ్చినా, రేవంత్ ఎన్ని స్కాములకు పాల్పడినా...బీజేపీ మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు ఉంటదని అన్నారు. గ్రూప్ 1 నిర్వహణలో ఘోరమైన అవకతవకలు జరిగి ఏకంగా పరీక్షనే రద్దు చేయాలని హైకోర్టు చెప్పినా రాష్ట్ర బీజేపీ కిమ్మనడం లేదని... విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకం చేసిన నేరపూరిత నిర్లక్ష్యం మీద, డబ్బులకు జాబులు అమ్ముకున్నారన్న ఆరోపణల మీద బీజేపీ మౌనానికి కారణమేమిటని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో ప్రతిదానికీ సీబీఐ విచారణ అని ఒంటికాలి మీద లేచిన బీజేపీ నేతలు గ్రూప్ 1 స్కాం మీద అదే విచారణ ఎందుకు కోరడం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. రేవంత్-బీజేపీల రహస్య మైత్రికి ఇది తాజా ఉదాహరణ మాత్రమేనని చెప్పుకొచ్చారు.

## 43 ఏళ్ల అజ్ఞాత జీవితానికి తెర

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**



మావోయిస్టు సెంట్రల్ కమిటీ సభ్యురాలు, మోస్ట్ వాంటెడ్ నక్సలైట్ నాయకురాలు సుజాతక్క తెలంగాణ పోలీసుల ఎదుట సరెండర్ అయ్యారు. ఆమెపై రూ.1 కోటి రివార్డు ఉంది. వివిధ రాష్ట్రాల్లో 106 కేసుల్లో నిందితురాలిగా ఉన్నారు. సుజాతక్క లొంగుబాటు మావోయిస్టు కార్యకలాపాలకు గట్టి ఎదురుదెబ్బగా భావిస్తున్నారు. సుజాతక్క అసలు పేరు పోతుల కల్పన, 1984లో ప్రముఖ మావోయిస్టు నాయకుడు కిషన్జీ అలియాస్ మల్లోజుల కోటేశ్వర రావుని వివాహం చేసుకున్నారు. కిషన్జీ 2011లో పశ్చిమ బెంగాల్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరణించారు. అప్పటి నుంచి సుజాతక్క మావోయిస్టు సంస్థలో కీలక పాత్ర పోషిస్తూ, బస్తర్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ సరిహద్దు ప్రాంతాల్లో కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు. ఆమెపై హత్యలు, దాడులు, దోపిడీలు, పేలుడు పదార్థాల సేకరణ వంటి ఆరోపణలతో కేసులు నమోదయ్యాయి. "సుజాతక్క లొంగుబాటు మావోయిస్టు ఉద్యమానికి పెద్ద దెబ్బ. ఆమె సెంట్రల్ కమిటీలో కీలక సభ్యురాలిగా, ఆయుధాల సేకరణ, రిక్రూట్‌మెంట్, వ్యూహాత్మక నిర్ణయాల్లో పాల్గొనేవారు. ఆమె లొంగిపోవడం వల్ల మావోయిస్టు నెట్‌వర్క్‌పై మరింత సమాచారం లభించే అవకాశం ఉంది" అని పోలీసులు ప్రకటించారు. సుజాతక్క ఆరోగ్య సమస్యలు, సంస్థలో అంతర్గత విభేదాలు, పోలీసుల ఒత్తిడి కారణంగా లొంగిపోయినట్టు తెలుస్తోంది. సుజాతక్క 1980లలో మావోయిస్టు ఉద్యమంలో చేరారు. గద్వాల ప్రాంతానికి చెందిన సుజాత అసలు పేరు పోతుల కల్పన. ఒక మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన ఆమె, విద్యార్థి ఉద్యమాల ద్వారా నక్సలైట్ భావజాలం వైపు ఆకర్షితురాలయ్యారు. ఆమె నాయకత్వంలో బస్తర్ ప్రాంతంలో అనేక దాడులు జరిగాయి, ఇందులో 2010లో దంతెవాడలో 76 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్ల హత్యకు సంబంధించిన కేసు కూడా ఉంది. పోలీసులు సుజాతక్క విచారణ ద్వారా మావోయిస్టు సంస్థలోని ఇతర కీలక నాయకులు, ఆయుధ డిపోల గురించి సమాచారం సేకరించే ప్రయత్నంలో ఉన్నారు. ఈ ఘటనతో బస్తర్ ప్రాంతంలో మావోయిస్టు కార్యకలాపాలు మరింత బలహీనపడే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. లొంగిపోవడమో.. చనిపోవడమో తేల్చుకోవాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా మావోయిస్టులకు ఇటీవలే తేల్చి చెప్పారు. ఈ క్రమంలో కీలక నాయకత్వం లొంగుబాటులో ఉంది. ఆమెకు పాతిక లక్షల ఆర్థిక సాయం అందిస్తామని తెలంగాణ డీజీపీ తెలిపారు. ఇతర నక్సలైట్లు కూడా జనజీవన స్రవంతిలో కలవాలని తెలంగాణ డీజీపీ పిలుపునిచ్చారు.

# గ్రూప్-1 పేరుతో లక్షలు దండారు

మొదటి పేజీ తరువాయి

అనేవి బయటకు వస్తాయి అని తెలిపారు. సిద్దిపేటలో మెగా జాబ్ మేళా కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి హరీష్ రావు కీలక ప్రసంగం చేశారు. 'రాష్ట్రంలో ఈరోజు ఏం జరుగుతుందో మీకు తెలవనిది కాదు. గ్రూప్ వన్ ఎగ్జామ్ పెడితే నిరుద్యోగులు వారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లక్షల రూపాయలు ఫలాన మంత్రులు, ఫలాన అధికారులు లంచం అడిగారు అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత నిర్లక్ష్యంగా పరీక్ష నిర్వహిస్తారా అని స్వయంగా హైకోర్టు ప్రభుత్వంపై మొట్టికాయలు వేసింది. నిజంగా తప్పు చేయకపోతే ముఖ్యమంత్రి సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి. అవినీతికి పాల్పడ్డ వారిని శిక్షించాలి.'అని మాజీమంత్రి హరీశ్ రావు డిమాండ్ చేశారు. గ్రూప్-1 పరీక్షా ఫలితాలలో జరిగిన తప్పును సరిదిద్దకుండా మరో అప్పీల్‌కి పోదామని ప్రభుత్వం చెప్పడం మూర?త్వం అని మాజీమంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. 'రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామన్నారు. రెండేళు పూర్తకావస్తున్నాయి. 2 లక్షలు ఉద్యోగాలు ఏమయ్యాయి రేవంత్ రెడ్డి? రాహుల్ గాంధీని అశోక్ నగర్ చౌరస్తాలో కూర్చోబెట్టి మాటిచ్చారు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని.. ఏమైంది?'అని నిలదీశారు. 'ఉద్యోగ నోటిఫికేషన్ వేసింది కేసీఆర్. పరీక్ష నిర్వహించింది కేసీఆర్. ఇంటర్వ్యూ నిర్వహించింది కేసీఆర్. కేవలం ఉద్యోగ పత్రాలు ఇచ్చింది మాత్రం రేవంత్ రెడ్డి.'అని మాజీమంత్రి హరీశ్ రావు చెప్పుకొచ్చారు. 'అసెంబ్లీలో గట్టిగా నిలదీస్తే చర్చ పెట్టకుండా ఒక అంశాన్ని బట్టి జాబ్ క్యాలెండర్ అని పారిపోయారు. జాబ్ క్యాలెండర్ కాదు అది జాబ్ లెస్ క్యాలెండర్. ప్రియాంక గాంధీతో హుస్నాబాద్ సభలో చెప్పించారు.. నిరుద్యోగ యువతకు నాలుగువేల నిరుద్యోగ భృతి ఇస్తామని. ఏమైంది.? ప్రభుత్వం నిరుద్యోగ యువతని పూర్తిగా మోసం చేసింది. 'మీ పక్షాన మేము పోరాటం చేసి అసెంబ్లీలో ప్రశ్నిస్తాం. మీకు న్యాయం జరిగే వరకూ కృషి చేస్తాం'అని మాజీమంత్రి హరీశ్ రావు హామీ ఇచ్చారు.

'కృషితో నాస్తి దుర్భిక్షం అన్నారు. పట్టుదలతో కృషి చేస్తే జీవితంలో ఏదైనా సాధించవచ్చు. చాలా మందికి ప్రభుత్వ ఉద్యోగం వస్తేనే బాగుండు మంచి ఉద్యోగం వస్తేనే బాగుండు అని అనుకుంటారు. తప్పులేదు అలా అనుకోవడంలో... కానీ జీవితంలో మొదటి అడుగు పడడం అనేది చాలా ముఖ్యం.'అని మాజీమంత్రి హరీశ్ రావు అన్నారు. 'నా అనుభవంతో 25 సంవత్సరాల ప్రజా జీవితంలో గమనించి చెబుతున్న మాట. జీవిత ప్రయాణంలో మొదటి అడుగు పడడమే చాలా ముఖ్యం... మంచి అని వెయిట్ చేస్తే జీవితంలో లేజీనేస్ పెరిగిపోతుంది. సిద్దిపేట దాటి హైదరాబాద్‌లో ఉద్యోగం చేస్తేనే మీకు అనుభవం వస్తుంది. ఉద్యోగం కోసం మీరు ఊరుదాటి వెళితే మీకు ప్రపంచం అర్ధమవుతుంది. పోటీ ప్రపంచంలో నువ్వెక్కడున్నావు, ఎక్కడ నిలబడ్డావు, ముందుకు సాగాలంటే ఏం చేయాలనే విషయాలతో మీ ఆలోచన విధానంలో మార్పు వస్తుంది. కష్టం విలువ తెలుస్తుంది డబ్బు విలువ తెలుస్తుంది. ఉన్నత ఉద్యోగానికి, ప్రభుత్వ ఉద్యోగానికి ప్రయత్నం చేస్తూ ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోండి.'అని మాజీమంత్రి హరీశ్ రావు చెప్పుకొచ్చారు. 'మొన్న నేను లండన్‌కి వెళ్ళినప్పుడు కూడా మన ఐటీ టవర్‌లో కంపెనీలు ఏర్పాటు చేయాలని అక్కడ ఉన్న తెలంగాణ బిడ్డలను కోరడం జరిగింది. ఈసారి ఎంతమందికి అవకాశం వస్తే అంతమంది ఉద్యోగాల్లో చేరాలని కోరుతున్నాను. దాదాపు 30



కంపెనీలు మీకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ఇక్కడికి వచ్చాయి'అని మాజీమంత్రి హరీశ్ రావు చెప్పుకొచ్చారు. 'మీ ఆలోచన సిద్దిపేట నుండి హైదరాబాద్‌కి పరిమితం కావద్దు. ముంబై కో, ఢిల్లీ అక్కడి నుండి ప్రపంచవైపుకు సాగాలి. ఇతర దేశాల్లో మన దగ్గర నుంచి వెళ్లిన పిల్లలు చదువుతూ చిన్న ఉద్యోగం అయినా చేస్తూ వారి కలలను సహకారం చేసుకుంటారు. ఇక్కడ మనము ఈ జాబ్ చేయాలా అంటే చిన్న ఉద్యోగం చేయాలనే అనుకుంటాం కానీ అక్కడ ఉద్యోగం చేయడమే గౌరవంగా భావించి చిన్నదైనా, పెద్దదైన చేస్తూ వారి లక్ష్యాన్ని సాధిస్తారు. మీరు కూడా మొదటి అడుగు వేయండి. పోటీ ప్రపంచంతో పోటీపడి జీవితంలో మిమ్మల్ని మీరు సాధించండి.'అని మాజీమంత్రి హరీశ్ రావు హితవు పలికారు.

vishalabharathi Telugu Daily

# విశాల భారతి
తెలుగు దిన పత్రిక

ఆదివారం
14.09.2025
హైదరాబాద్

3

epaper:vishalabharati.com
www.vishalabharati.com

GENERAL NEWS


## వరద ముప్పు ప్రాంతాల్లో పర్యటించిన కార్పొరేటర్ కళ్లెం



పెద్ద అంబర్ పేట్, విశాలభారతి: హయత్ నగర్ డివిజన్‌లోని బంజారా కాలనీలో వరద ముప్పు పరిస్థితులను స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి స్వయంగా పర్యటించారు. అనంతరం ఆయన హైడ్రా సిబ్బందితో కలిసి మునగనూర్ కల్వర్ట్ వద్ద వరద నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బంజారా కాలనీలోకి వరద నీరు చేరకుండా, వెంటనే తాత్కాలిక కాలువను ఏర్పాటు చేసి వరద నీరు సహజంగా కాలువలోకి వెళ్ళేలా చర్యలు తీసుకోవాలని హైడ్రా అధికారులను ఆదేశించారు. అదేవిధంగా హయత్ నగర్ డివిజన్‌లో ఎక్కడా రోడ్లపై వర్షపు నీరు నిల్వ ఉండకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని విధాల జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు కార్పొరేటర్ స్పష్టం చేశారు.




## మానవతకు నిలువుటద్దంఅంగన్వాడీ టీచర్లు

డోర్నకల్, విశాలభారతి:

కష్టకాలంలో ఉన్న ఎలమంచిలి తండ టు అంగన్వాడి హెల్పర్ కుటుంబానికి అండగా నిలిచి, అంగన్వాడీ టీచర్లు మానవత్వాన్ని చాటుకున్నారు. మూడు వారాల కిందట పత్తి చేనులో పాముకాటుకు గురై మృత్యువుతో పోరాడి గెలిచిన రిపోర్టర్ ప్రవీణ్ నాయక్ సతీమణి శారదను(అంగన్వాడి హెల్పర్) వారు నివాసంలో పరామర్శించారు. వివరాల్లోకి వెళితే, టి.డబ్ల్యూ.జె.ఏ (TWJA) నేత అయిన ప్రవీణ్ భార్య పాముకాటుకు గురై ఇంట్లో కోలుకుంటున్న విషయం తెలుసుకున్న టీచర్లు, వెంటనే స్పందించారు. శారద ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ఆమెకు మనోధైర్యాన్ని నూరిపోశారు. ఈ కష్ట సమయంలో మేమున్నామని, మీకేం భయం లేదని భరోసా ఇచ్చి తమ ఉదారతను చాటుకున్నారు. వారి ఆత్మీయ పలకరింపుతో ఆ కుటుంబంలో కొత్త ధైర్యం నిండింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ కుమ్మరిగండ్ల జ్యోతి, జి కవిత, పద్మ, సరిత, ఉమా ,మల్లికాంబ, పార్వతి, విజయ తదితరులు పాల్గొన్నారు.

## శతకోటి జీవన శైలిలో గొప్పవాడు మానవుడే

దేవరుప్పుల, విశాలభారతి:



రైటర్ సుధాకర్ శతకోటి జీవరాశులలో జీవన శైలిలో గొప్పవాడు మానవుడే అని కవిత వెళ్ళు బుచ్చారు. అడవికి రాజు సింహమే అయినప్పటికీ అడవిని ఆస్వాదించేది సకల జీవరాశులు కూడా, విశ్వమంతా ప్రకాశించేది సూర్యుడే అయినప్పటికీ ఆ వెలుతురులో తన గమ్యాన్ని చేరేది జీవి కూడా, పూలవనం వనమాలిదే అయినప్పటికీ సుగంధ పరిమళాలు బాటసారివి కూడా,డబ్బు ధనవంతుడికే సొంతం అయినప్పటికీ స్నేహం చేసేది బిచ్చగాడితో కూడా, రాజ్యానికి రాజు రాజే అయినప్పటికి రాజ్యాన్ని కాపాడేది భటులు కూడా, నిప్పు అందరికీ అవసరమే అయినప్పటికీ అందులో ఆహుతి అయ్యేది చివరికి మనం కూడా, ఈ జీవితం భూమిమీదున్న ప్రతీ జీవిదే అయినప్పటికీ కష్ట సుఖాలు ఒక్క మనుషులకు మాత్రమే..

# నిస్వార్థ ప్రజా నాయకుడు ఓంకార్

తొర్రూరు, విశాలభారతి:




జీవిత చరమాంకం వరకు పీడిత ప్రజల పక్షాన పోరాడిన మద్ది కాయల ఓంకార్ నిస్వార్ధ ప్రజా నాయకుడని ఎం సిపిఐ (యూ) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పేర్కొన్నారు.ఎం సిపిఐ వ్యవస్థాపకుడు మద్దికాయల ఓంకార్ శతజయంతి సందర్భంగా ఎం సిపిఐ ఆధ్వర్యంలో తొర్రూర్ డివిజన్ లోని తిరుమల గార్డెన్ లో 'తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం–ఓంకార్ పాత్ర 'అనే అంశంపై రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు పార్టీ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న అధ్యక్షత వహించగా సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడు గొల్లపల్లి నాగయ్య, సిపిఐ ఎంఎల్ కేంద్ర కమిటీ సభ్యులు గుర్రం విజయ్ కుమార్ లతో కలిసి గాధగోని రవి కీలకో పన్యాసం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వెట్టిచాకిరీని నిర్మూలించాలి, దున్నేవానిదే భూమి అనే నినాదాలతో ప్రజల ముందుకు వచ్చి ఆంధ్ర మహాసభలో 15 ఏళ్ల ఓంకార్ వాలెంటీర్‌గా చేరి తరువాతి పోరాటంలో తుపాకీ చేతపట్టి నిజాం పాలనకు ఎదురొడ్డి పోరాడారన్నారు. 1972 నుంచి 83 వరకు మూడుసార్లు సీపీఎం నుంచి, 1985 నుంచి 1994 వరకు రెండుసార్లు ఎంసీపీఐ(యు) నుంచి మొత్తం ఐదు సార్లు (22 సంవత్సరాలు) నర్సంపేట ప్రజలు ఓంకార్‌ను ఎమ్మెల్యేగా గెలిపించుకున్నారని గుర్తు చేశారు. సాగు భూమి, సాగునీరు, ఇళ్ల స్థలాల పంపిణీ, మిగులు భూముల పంపకం, తాగునీరు, నిరుద్యోగ సమస్య, కార్మికుల, రైతాంగ సమస్యల పరిష్కారం కోసం పోరాడుతూ ప్రజలచే అసెంబ్లీ టైగర్ గా మన్ననల ందుకున్నారన్నారు. తెలంగాణ సాయుధ పోరాటాన్ని బీజేపీ హిందూ, ముస్లిం కొట్లాటగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తుందన్నారు. ఈ కుట్రలను తిప్పి కొట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఓంకార్ స్ఫూర్తితో పేద ప్రజల పక్షాన ఎం సిపిఐ నికార్సుగా నిలబడుతు ందన్నారు.సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడు నాగయ్య మాట్లాడుతూ.. తెలంగాణ రైతాంగ సాయుధ పోరా టంలో ఓంకార్ పాత్ర కీలకమని తెలిపారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని పతాక స్థాయికి తీసుకు వెళ్లడంలో ఆయన ఎనలేని కృషి చేశాడన్నారు. అడ వులపై ఆదివాసులకే హక్కులు ఉండాలని నినాదించాడని తెలిపారు. ఓంకార్ స్ఫూర్తితో కమ్యూనిస్టు ఉద్యమాలకు మద్దతుగా నిలవాలని కోరారు. సాయిధ పోరాటానికి సంబంధం లేని బిజెపి విమోచన పేరుతో ప్రజలను మభ్యపెడుతు ందన్నారు. సదస్సులో ఎంసిపిఐ నియోజ కవర్గ ఇంచార్జ్ గుగులోత్ అరుణ్ నాయక్, సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పాయం చిన్న చంద్రన్న, న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు గౌని ఐలయ్య, ఎం సి పి ఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి, నాయకులు మంద రవి వనం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ

వలిగొండ, విశాలభారతి:

నల్లగొండ జిల్లా కేంద్రంలో జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, నల్లగొండ మాజీ పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ అమరజీ సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాలు, వామపక్ష నాయకులు పాల్గొని ఆయనకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా AIYF జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ మాట్లాడుతూ "కామ్రేడ్ సుధాకర్ రెడ్డి ప్రజా ఉద్యమాలకు కట్టుబడి, నిరుపేదల హక్కుల కోసం జీవితాంతం పోరాడారు. ఆయన త్యాగస్ఫూర్తి, నిబద్ధత నేటి తరానికి మార్గదర్శకం" అని అన్నారు. సభలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, విద్యార్థి సంఘ ప్రతినిధులు పాల్గొని సుధాకర్ రెడ్డి సేవలను స్మరించారు.

## యూరియా పంపిణీపై మండల స్థాయి ప్రణాళిక

సీరోల్, విశాలభారతి:



మహబూబాబాద్ జిల్లా,సీరోలు మండలంలోని తాసిల్దార్ కార్యాలయంలోని నిర్వహించిన అధికారుల సమీక్ష సమావేశంలో తాసిల్దార్ పూర్ణచందర్ పాల్గొని మాట్లాడుతూ... ఇప్పటి వరకు 635%మీ% (మెట్రిక్ టన్నుల) యూరియా కాంపెల్లి,మన్నెగూడెం మండల సహకార సంఘాల ద్వారా తేది: 12.09.2015 వరకు పంపిణీ చేయడం జరిగినది. జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం శనివారం నుండి రైతుబంధులో ఉన్న లిస్ట్ ప్రకారం అసలు యూరియా అందని రైతులకు ప్రాధాన్యత ఇస్తూ రోజువారి లిస్టులు తయారు చేసి వాట్సాప్ గ్రూపుల ద్వారా సామాణిక మాధ్యమాల ద్వారా రైతులకు గ్రామాలకు సమాచారం చేరవేస్తాము అని తెపినారు. పోలిస్ సహకారంతో, రెవెన్యూ, పంచాయితీ,వ్యవసాయ శాఖకు పూర్తి స్థాయిలో నిమగ్నమై ఈ పంపిణీ కారుక్రమాన్ని చేపడతున్నాం. సమృద్ధిగా మూరియా పంపిణి రైతులకు మండల రైతులకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు,అందుకని ప్రతి రోజు సంవృద్ధిగా యూరియా సరఫరా జరుగుతుంది. కావున ఆదుకై రైతు ఆందోళన చెందవద్దని తెలయచేస్తున్నాము. రైతులు సమన్వయా పాటించి అవసరం మేరకు మాత్రమే యూరియా కొనుగోలు చేయమని కోరుతన్నాము ప్రతి ఒక్క రైతుకు యూరియా పంపిణీజరుపబడును. ఈ యొక్క కార్యక్రమంలో ఎంపీడీవో,అగ్రికల్చర్ ఆఫీసర్, సీరోలు సబ్ ఇన్స్పెక్టర్ గంధ్ర సంతోష్ పాల్గొన్నారు.



## కామినేని హాస్పిటల్ వారి ఉచిత వైద్య శిబిరం

చౌటుప్పల్, విశాలభారతి:

మండలంలోని ధర్మోజిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో కామినేని హాస్పిటల్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా యువజన కాంగ్రెస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు జువ్వి నరసింహ హాజరై తదనంతరం వారు మాట్లాడుతూ గ్రామస్తులు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.వైద్య శిబిరంలో భాగంగా బీపీ,షుగర్ లతో పాటు పలురకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ముఖ్యంగా వృద్ధులు మోకాళ్ళ నొప్పులు, కీళ్ల నొప్పులకు వైద్యం చేయించుకున్నారు. ఉచితంగా మందులు పంపిణీ చేసిన కామినేని వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి, కామినేని హాస్పిటల్ సూపర్ వైజర్ బాలకృష్ణ, వైద్య బృందం, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంతాల్లో పర్యటించిన కార్పొరేటర్ కళ్లెం

పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:



గురువారం సాయంత్రం కురిసిన భారీ వర్షంతో ఎగువ ప్రాంతాల నుండి భారీగా వచ్చిన వరదనీటికి హయత్ నగర్ డివిజన్‌లోని పలు లోతట్టు కాలనీలు నీటమునిగాయి. ఈ పరిస్థితిని గమనించిన స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి రాత్రి 9 గంటల సమయంలో స్వయంగా వర్షంలోనూ లోతట్టు ప్రాంతాలను సందర్శించి సహాయక చర్యల్లో పాల్గొన్నారు. కార్పొరేటర్ పర్యటించిన ప్రాంతాలు... పద్మావతి కాలనీ, హయత్ నగర్ బస్ డిపో,బృందావన్ కాలనీ, శివాజీ కాలనీలాలను పరిశీలించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు అకాల వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎగువ ప్రాంతాల నుండి వరద నీరు లోతట్టు కాలనీల్లోకి ప్రవహించే ప్రమాదం ఉందని, దానిని నివారించేందుకు ఉదయం నుంచి సంబంధిత హైడ్రా సిబ్బందితో కలిసి తగు చర్యలు చేపడతామని తెలిపారు. అలాగే ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకున్నా వెంటనే సమాచారం అందజేయాలని కాలనీవాసులను కోరారు. ప్రజలకు మనోధైర్యాన్ని కల్పిస్తూ, సమస్యల పరిష్కారానికి తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని కార్పొరేటర్ భరోసా ఇచ్చారు.

## క్రీడోత్సవాలకు ముఖ్యఅతిథిగా పాల్గొనాలి
### ఆర్మూర్ ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందజేత

ఆర్మూర్ ,విశాలభారతి:



ఆలూరు మండల కేంద్రంలోని మండల అంతర్ పాఠశాల క్రీడోత్సవాలకు ముఖ్య అతిథిగా పాల్గొనాలని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డికి ఆహ్వాన పత్రికను మండల విద్యాశాఖ అధికారి యం.నరేందర్ శుక్రవారం అంకాపూర్ లోని ఆయన నివాసంలో అందజేశారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి హాజరవుతానని హామీ ఇచ్చారు అంతర్ పాంశాల క్రీడోత్సవాలు ఈనెల 16 నుండి 18 వరకు నిర్వహి ంచనున్నట్లు ఫిజికల్ డైరెక్టర్ పి రాజేష్ తెలిపారు. గణిత శాస్త్ర ఉపాధ్యాయులు రాజేష్, పి ఆర్ టి యు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మహమ్మద్ ఆశ్పా క్ మహమ్మద్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## క్విజ్ విజేతలకు బహుమతి ప్రధానం

ఆర్మూర్, విశాల భారతి:

లూరు మండల విద్యా వనరుల కేంద్రంలో జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి క్విజ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు శుక్రవారం ఆలూరు మండల విద్యాశాఖ అధికారి మేస నరేందర్ బహుమతులు ప్రధానం చేశారు. హై స్కూల్ స్థాయిలో మొదటి బహుమతి కల్లెడ జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలకు చెందిన క్యాతి రేఖ, రెండవ బహుమతి ఆలూరు జిల్లా పరిషత్ పాఠశాల కు చెందిన కీర్తన ప్రైమరీ స్కూల్ స్థాయిలో మొదటి బహుమతి గుప్త ప్రాథమిక పాఠశాల కి చెందిన శాన్వి రిషికేష్, రెండవ బహుమతి ఆలూరు ప్రాథమిక పాఠశాల నుండి హరీష్ నవనీతలు విజేతలుగా నిలవడంతో బహుమతులు అందజేశారు. వీరిని ఉపాధ్యాయులు అభినందించారు.

# సీతారాం ఏచూరి మహోన్నతమైన వ్యక్తి

### సిపిఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, ఏజే రమేష్.

మణుగూరు, విశాలభారతి:



భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ అఖిలభారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి లౌకిక విలువల కోసమే ఆయన జీవితాంతం పోరాడిన మహోన్నతమైన వ్యక్తిని సిపిఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, ఏజే రమేష్ కొనియాడారు. మణుగూరు సిపిఐ ఎం మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సభ కోడిశాల రాములు అధ్యక్షతన జరిగింది. ఈ సభలో ముఖ్య అతిథులుగా సిపిఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య,ఏ జె రమేష్ లు పాల్గొని మాట్లాడారు.దేశ రాజకీయ రంగంలో ఆయన లేని లోటు స్పష్టంగా కన్పిస్తున్నదన్నారు. భారత రాజ్యాంగ మౌలిక విలువలైన ప్రజాస్వామ్యం, లౌకికవాదం,ఫెడరలిజం,సామాజిక న్యాయం, సమానత్వం,సోషలిజంలపై ఆరెస్సెస్ దాని సరసున నడుస్తున్న బీజేపీ కేంద్ర సర్కారు తీవ్రమైన దాడి చేస్తున్న తరుణంలో,దాన్ని ఎదిరించి పోరాడే శక్తులను ఐక్య పర్చి ముందుకు తీసుకుపోవడంలో సీతారాం ఏచూరి కృషి మహోన్నతమైనదని కొనియాడారు. ఇప్పుడు ఆయన మన మధ్య లేకపోయినా ఆ ఒరవడిని మరింత పటిష్టంగా ముందుకు తీసుకుపోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదన్నారు.భారతీయత భావనకు పునాది మన సమ్మిశ్రిత సాంస్కృతిక వారసత్వంలో ఉందని సీతారాం ప్రగాఢంగా నమ్మారన్నారు.ఈ సమ్మిశ్రిత సాంస్కృతిక వారసత్వాన్ని ఆరెస్సెస్ మతోన్మాద శక్తులు ధ్వంసం చేస్తున్నాయని,ఆరెస్సెస్ రాజకీయ విభాగమైన బీజేపీ అధికారాన్ని,రాజ్య వ్యవస్థలను ఉపయోగించుకుని మరింత వినాశకరమైన దాడులు చేస్తున్నదని,దీన్ని ఎదిరించి మన సమ్మిశ్రిత సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవడం మన దేశ పురోభివృద్ధికి, అంతిమంగా సోషలిస్టు సమాజ సాధనకు అవసరం అన్న స్పృహతోనే ఫాసిస్టు హిందుత్వ మతోన్మాద శక్తులను నిరంతరం సీతారాం ఏచూరి ఎదుర్కొన్నారని తెలిపారు.అయితే ఆ పని ఇంకా అసంపూర్తిగానే మిగిలి పోయిందన్నారు.నేడు బీజేపీ,ఆరెస్సెస్ మతతత్వ శక్తులు సర్వ సాధారణ ఆమోదం పొందిన ఈ భావనను వమ్ముజేస్తున్నాయని అన్నారు. బీజేపీ ఇతర మతతత్వ శక్తులు ఈ విశాల భారతీయతా భావనకు బదులుగా ఒక సంకుచిత,మత భావనను చొప్పించి దేశ సమైక్యతకు చిచ్చు పెడుతున్నాయని ఆరోపించారు.లౌకిక విలువలను కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గద్దల శ్రీనివాస్,సిపిఎం మణుగూరు మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు,సీనియర్ నాయకులు నెల్లూరు నాగేశ్వరరావు,మండల కార్యదర్శి వర్గ సభ్యులు పిట్టల నాగమణి పార్టీ మండల కమిటీ సభ్యులు,కుంజా రాజు,కొండ్రు గౌరీ,ఉప్పతల నరసింహారావు,నైనారపు నాగేశ్వరరావు,టేకుల సత్యవతి,దేవుళ్ల కోటయ్య,గుండి మల్లేష్,ఎం సుదర్శన్,ఆర్ శీను, కారం భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ వైకే వర్గానికి ఎడ్ల మల్లయ్య రాజీనామా

మహబూబాబాద్, విశాలభారతి:



మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ డివిజన్‌కు చెందిన సీనియర్ నాయకుడు ఎడ్ల మల్లయ్య పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, ప్రజా సంఘాలలో తన బాధ్యతలకు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం గత ముప్పై సంవత్సరాలుగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ తొర్రూర్ డివిజన్ కమిటీ సభ్యుడిగా, ఏఐకేఎంఎస్ జిల్లా కమిటీ సభ్యుడిగా పలు కీలక బాధ్యతలు నిర్వర్తించారు. ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తూ పలు పోలీస్ కేసులను ఎదుర్కొన్నప్పటికీ వెనుకడుగు వేయలేదని తెలిపారు. అయితే గత కొంతకాలంగా పార్టీ వైకే వర్గ నాయకత్వం తన పట్ల నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించిందని, పార్టీ సమావేశాలు, ప్రజా సంఘాల చర్చలు, ముఖ్యమైన కార్యక్రమాల సమాచారం తనకు అందించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాల స్థాయిలో సరైన సమన్వయం లేకపోవడం వల్ల సీనియర్ నాయకులను పూర్తిగా పక్కనబెట్టే పరిస్థితి నెలకొన్నదని విమర్శించారు. ఇలాంటి పరిస్థితుల్లో ఇకపై వైకే వర్గంలో కొనసాగడం సాధ్యం కాదనే నిర్ణయానికి వచ్చానని ఆయన స్పష్టం చేశారు. ప్రజల కోసం తాను చేసిన కృషి కొనసాగుతుందని, కానీ పార్టీలో ఉండి అనవసరమైన అవమానాలు భరించడం ఇష్టంలేదని అన్నారు. ఎడ్ల మల్లయ్య రాజీనామా తొర్రూర్ పరిసర ప్రాంతాల్లో కార్యకర్తల మధ్య చర్చనీయాంశంగా మారింది.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
ఆదివారం
14.09.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
4
vishalabharathi Telugu Daily
GENERAL NEWS



## ప్రజల అభివృద్ధి కోసం ఏ పని అయినా తక్షణమే జరగాలి

### GHMC డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి

ఎల్బీనగర్, విశాలభారతి :

మన్సూరాబాద్ డివిజన్, కాస్మోపాలిటన్ కాలనీలో ఓపెన్ స్పేస్ బేస్మెంట్ గ్రౌండ్ అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయని అట్టి ప్రాజెక్ట్‌లో భాగంగా బోర్ వెల్ త్రవ్వకం, గ్రౌండ్ చుట్టూరా చైన్ లింక్ మెష్, గేటు ఏర్పాటు వంటి పనులకు GHMC తరపున ?15.00 లక్షల నిధులు కేటాయించబడ్డాయని స్థానిక కాలనీ వాసుల సమక్షంలో GHMC డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి బోర్ వెల్ త్రవ్వక పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజల అభివృద్ధి కోసం ఏ పని అయినా తక్షణమే జరగాలి, వాగ్దానాలు కాదు పనులే నిదర్శనమని ఆయన స్పష్టం చేశారు. స్థానిక కాలనీ వాసులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ కార్పొరేటర్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు రుద్ర లక్ష్మీ నరసింహ, గంజి సత్తయ్య, జ్ఞానేశ్వర్, మల్లారెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీరామ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నఎమ్మెల్యే

పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:




ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి నేడు (శనివారం, 13 సెప్టెంబర్ 2025) అబ్దుల్లాపూర్ మెట్టు మండల పరిధిలోని పలు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. కార్యక్రమం ఉదయం 11 గంటలకు అబ్దుల్లాపూర్ మెట్టు గ్రామంలో ప్రారంభమై, తరువాత వరుసగా కవాడిపల్లి (12:00 గం.), చిన్న రావిరాల (12:30 నిమి.), పిగిలిపూర్ (1:30 నిమి.), ఇనాం గూడా (2:00 గం.), మజీద్ పూర్ (2:30 నిమి.) గ్రామాల్లో జరుగనుంది. ఈ సందర్భంగా నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగవంతం చేయడంపై ఎమ్మెల్యే దృష్టి సారించనున్నారు. ప్రజల సౌకర్యం కోసం ప్రాధాన్యత కలిగిన పలు పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉందని స్థానికులు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో నియోజకవర్గంలోని అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొనాలని పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త పల్లి జైపాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సి హెచ్ భాస్కర్ చారీ పిలుపునిచ్చారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

మునుగోడు, విశాలభారతి:



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్ లోని వారి నివాసంలో కలిసి మర్యాదపూర్వకంగా శుక్రవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టిపిసిసి పున్న కైలాస్ నేత ఈ సందర్భంగా మాట్లాడుతూ, కామారెడ్డిలో జరగబోవు బీసీ గర్జనలో బలహీన వర్గాలకు తగు న్యాయం చేయడానికి ముఖ్య ఉద్దేశమని అన్నారు, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు, రాబోవు స్థానిక సంస్థల ఎలక్షన్లలో కష్టపడ్డ వారికి తగు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.



# పత్తి పంట పొలాలు పరిశీలన

మునుగోడు, విశాలభారతి:

మండలంలోనీ పులిపలుపుల క్లస్టర్ పరిధిలోని గంగోరి గూడెం గ్రామంలో శుక్రవారం రోజున పత్తి పంట పొలాలను సందర్శించి ఎందుకు లేదు మండల వ్యవసాయ అధికారులు రైతులకు పలు సూచనలు చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ. రసం పీల్చు పురుగుల ఎర్రనల్లి ఉధృతిని కృషి విజ్ఞాన కేంద్రం కంప సాగర్ ఎంటమాలజీ శాస్త్రవేత్త డాక్టర్ రాములమ్మ పరిశోధన కేంద్రం ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ లింగయ్య రైతులకు అవగాహన కల్పించారు, నివారణ చర్యలను వివరించారు, వ్యవసాయ సహాయ సంచాలకులు బి. వేణుగోపాల్, మండల వ్యవసాయ అధికారి ఎస్ పద్మజ, శాస్త్రవేత్త డాక్టర్ చంద్రశేఖర్, రైతులకు సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో. వ్యవసాయ విస్తరణ అధికారులు ఎం. నరసింహ, మౌనిక, రైతులు, పానుగంటి నరసింహ, వీరమల్ల ఈశ్వరయ్య, గోపగోని స్వామి సురేందర్ రెడ్డి, గోపగోని మమత, యాదమ్మ అంజమ్మ, ఇళ్ళ కిరణ్ కుమార్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, తదితరులు, పాల్గొన్నారు.

## సీతారాం ఏచూరి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు

### సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి

వలిగొండ, విశాలభారతి:



వలిగొండ పట్టణంలో శుక్రవారం సిపిఎం కమిటీ ఆధ్వర్యంలో మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ రాజ్యసభ సభ్యులు సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి కార్యక్రమం గర్దాసు నరసింహ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు అర్పించి నివాళు లర్పించారు. మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ, "సీతారాం ఏచూరి గొప్ప మార్క్సిస్టు మహా మేధావి, ఆయన మరణం భారత కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని నష్టం" అని పేర్కొన్నారు. విద్యార్థి ఉద్యమాల నుండి రాజ్యసభ వరకు ప్రజా పోరాటాల్లో కీలకపాత్ర పోషించిన ఆయన దేశ ప్రజాస్వామిక వాదులకు ఆదర్శమని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు, కమిటీ సభ్యులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వలిగొండలో యూరియా కొరత - రైతులు ఆందోళనలో

వలిగొండ, విశాలభారతి:



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీసీఎస్ లిమిటెడ్) వద్ద యూరి యా కొరత రైతులను తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తోంది. గత ప్రభు త్వ కాలంలోనూ ఇదే సమస్య ఎదుర్కొన్న రైతులు, ప్రస్తుత ప్రభుత్వంలో కూడా పరిస్థితి మారకపోవడంతో ఆవే దన వ్యక్తం చేస్తున్నారు. పొద్దుగాల నాలుగు గంటలకు లేచి ఎరువుల కోసం క్యూలలో నిలబడినా, తిండీ నీళ్ళు లేక అయోమయంలో గడుపుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరు నెలలుగా శ్రమించి పెం చిన పంటకు యూరియా అందక వరిసెను పాడైపోతుందేమోనన్న భయంతో రైతులు తలలు పట్టుకుంటు న్నా రు. మా గోడు ఎవరికి చెప్పుకోవాలి? మా బతుకులు ఎవరికి భరోసా?" అని రైతులు ప్రశ్నిస్తున్నారు. సర ఫరా లోపం కారణంగా పంటలు నష్టపోతే తమ జీవనోపాధి దెబ్బతింటుందని వారు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ప్రకాష్‌గౌడ్ దమ్ముంటే రాజీనామా చేసి గెలవాలి

### నీతిమాలిన రాజకీయాలకు తెరలేపిన ఎమ్మెల్యే

### ప్రజల కోసం కాదు,స్వార్థం కోసమే పార్టీ మార్పు

### నిప్పులు చెరిగిన రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి

రాజేంద్రనగర్, విశాల భారతి :



ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు దమ్ముంటే రాజీనామా చేసి తిరిగి గెలవాలని నియోజకవర్గ బిజెపి ఇంచార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి సవాల్ విసిరారు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ సిగ్గుమాలిన పని చేస్తున్నారని మండిపడ్డారు. చిల్లర రాజకీయాలకు ప్రకాష్ గౌడ్ పెట్టింది పేరు అని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో రాజకీయాల్లో పార్టీ ఫిరాయింపుల కేసులో ఎమ్మెల్యేల ఫిరాయింపుల విషయంలో స్పీకర్ నిర్ణయం తీసుకోవాల్సిన తరుణంలో స్థానిక ఎమ్మెల్యే చిల్లర రాజకీయాలకు తెరలేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పీకర్ కు ఎమ్మెల్యే ఇచ్చిన సమాధానం విస్తుగొల్పేలా ఉందని అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ చేస్తున్న సిగ్గు మాలిన పనిని జనం గమనిస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి పనికిమాలిన పనికి తెరలేపిన ఎమ్మెల్యేపై శాసనసభాపతి చర్యలు తీసుకోవాలన్నారు. స్పీకర్ కు ఇచ్చిన సమాధానంలో ఎమ్మెల్యే ఇప్పటికీ బీఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్నట్లుగా చెప్పడం ఏంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిజంగానే ప్రజలకు మంచి చేసి ఉంటే,ఉప ఎన్నికల్లో పోటీ చేసి మళ్లీ గెలిచి చూపించాలని సవాల్ విసిరారు. పార్టీ మారిన ఎమ్మెల్యే తమ పదవికి రాజీనామా చేసి,దమ్ముంటే ఉప ఎన్నికల్లో పోటీ చేసి తిరిగి గెలవాలని తోకల శ్రీనివాస్ రెడ్డి సవాల్ విసిరారు. ఎమ్మెల్యే ఇప్పటికీ బీఆర్ఎస్ పార్టీలోనే ఉంటే కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో ఎందుకు పాల్గొంటున్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తాను బీఆర్ఎస్ లో ఉన్నా కూడా ముఖ్యమంత్రిని వెళ్లి కలిసిన సమయంలో సీఎం పార్టీ ఖండువా కప్పలేదని, కేవలం జెండాను కప్పారని సిగ్గుమాలిన సమాధానం ఎలా చెబుతారని ప్రశ్నించారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే పుణ్యాన ప్రజలు తలెత్తుకోలేకపోతున్నారన్నారు. తాను అధికారంలో ఏ పార్టీ ఉంటే అదే పార్టీలోకి మారడం పరిపాటిగా మారిందన్నారు. గతంలో టీడీపీ నుంచి బీఆర్ఎస్ లోకి, బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి మారుతూ తన ఆస్తులను కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారం కోసమే పార్టీ మారుతున్నట్లు చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీలో రాసుకుపూసుకు తిరిగిన ఫోటోలు,వీడియోలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి క్షీరాభిషేకాలు,ప్రశంసలు ఇలా అన్ని చేస్తున్నావని మండిపడ్డారు.

## ఎవరైనా చంపించారా? లేక పాత కక్షలే కారణమా?

### కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న కుషాయిగూడ పోలీసులు

కుషాయిగూడ, విశాలభారతి:





ఎవరైనా చంపిచారా, లేక హత్యకు పాత కక్షలతో చంపేశాడా. సంచలనం సృష్టించిన కుషాయిగూడ మర్డర్.. అందరూ చూస్తుండగానే ఒక వ్యక్తిని మరో వ్యక్తి కత్తితో దాడి చేసి హత మార్చాడు. కుషాయిగూడ పోలిస్టేషన్ పరిధిలోని హెచ్.బి కాలనీ, మంగాపురం కాలనీలో నివసించె శ్రీకాంత్ రెడ్డి కరీం నగర్, తక్కెలపల్లికి చెందిన రిటైర్డ్ డిస్ట్రిక్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ లింగారెడ్డి కొడుకు. లింగారెడ్డికి శ్రీకాంత్ రెడ్డి అనే కొడుకు, కూతురు. కూతురు ప్రస్తుతం అమెరికాలో డాక్టర్. తన తల్లి కూడా అమెరికాలోనే ఉంది. అనే వ్యక్తి గత కొన్ని సంవత్సరాలుగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు. అతని దగ్గర లాలాపేట్ కు చెందిన డానియల్ జోసఫ్ అనే వ్యక్తి శ్రీకాంత్ రెడ్డి ఆఫీస్ లో కూర్చుని మద్యం సేవించారు. మధ్యాహ్నం 3:45 సమయంలో భయటకు వెళ్లిన అనంతరం శ్రీకాంత్ రెడ్డిపై విచక్షణ రహితంగా కత్తితో దాడి చేసి హతమార్చాడు. జోసఫ్ డానియల్ పక్కనే ఉన్న ధన్‌రాజ్ అనే వ్యక్తి అడ్డుకోకపోగ, పడిపోయాడు, పోదాం పద అని చెప్పి అక్కడినుండి పారిపోయాడు. అతను వెళ్లిన కొద్ది సేపటికి డానియల్ స్కూటీ తీసుకుని వెళ్లాడు. అది గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించి డానియల్ ను పోలీసులకు అప్పగించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి డానియల్ ఎందుకు హత్య చేశాడు, ఎవరైనా కావాలనే చేపించారా, పాత కక్షలు ఉన్నాయా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.



## ఎస్సీ కాలనీ అంగన్వాడి టీచర్‌ను సస్పెండ్ చేయాలి

### దళిత అధికారిపై వివక్ష అసహ్యం

### చర్యలు తీసుకోకపోతే ఉద్యమం తప్పదన్న హెచ్చరికదళిత కాలనీలో పనిచేయని టీచర్ కు ఉద్యోగం ఎందుకు.

### బీఆర్ఎస్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు శాగంటి శ్రీను

చిన్న గూడూరు, విశాలభారతి:

చిన్న గూడూరు మండల కేంద్రంలోని స్థానిక ఎస్సీ కాలనీ అంగన్వాడి సెంటర్ టీచర్, మరో ముగ్గురు టీచర్లు 25 మంది అంగన్వాడి టీచర్ల సంతకాలు ఫోర్జరీ చేసిన వాళ్లను తక్షణమే సస్పెండ్ చేయాలని బీఆర్ఎస్ ఎస్సీ సెల్ చిన్న గూడూరు మండల అధ్యక్షులు శాగంటి శ్రీను డిమాండ్ చేశారు. చిన్న గూడూరు మండల కేంద్రంలో శుక్రవారం వీలేకరులతో మాట్లాడిన బీఆర్ఎస్ ఎస్సీ సెల్ చిన్న గూడూరు మండల అధ్యక్షులు శాగంటి శ్రీను ఘాటుగా స్పందించారు. ఎస్సీ కాలనీ అంగన్వాడి సెంటర్ టీచర్ ఫోర్జరీ చేయడం తీవ్రంగా ఖండనీయమైన విషయం. ఇలాంటి వారు ప్రభుత్వ పదవుల్లో కొనసాగడం అవమానం. వెంటనే సస్పెండ్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలి. లేకపోతే మేము బలమైన ప్రజా ఉద్యమం చేపడతాం అని స్పష్టం చేశారు. ఇంకొక విషయం ఏమిటంటే స్థానిక మండల కేంద్రంలో ఆమె నిర్వహిస్తున్న ఎస్సీ కాలనీ అంగన్వాడి సెంటర్ ను ఆమె ఇంట్లో పెట్టుకోవడంలో మతలాబు ఏంటో అని దుయ్యపట్టారు. ఎస్సీ కాలనీ అంగన్వాడిని దళిత కాలనీకి వెళ్లి ఉద్యోగం నిర్వహించని ఆమెకు ఉద్యోగం అవసరమా అని గుర్తు చేశారు. అంతేకాకుండా దళిత అధికారి అయిన ఐసిడిఎస్ మండల సూపర్వైజర్ పై చూపుతున్న వివక్షతను తట్టుకోలేమని శ్రీను మండిపడ్డారు. "దళిత అధికారిని లక్ష్యంగా చేసుకుని అవమానించడం సమాజాన్ని అవమానపరచడమే. ఇది సహించలేని అన్యాయం. అధికారుల నిర్లక్ష్యం కొనసాగితే చిన్న గూడూరు వీధులన్నీ ఆందోళనలతో మార్మోగుతాయి అని హెచ్చరించారు. స్థానిక ప్రజలు కూడా ఇదే డిమాండ్ చేస్తున్నారు. "ఫోర్జరీ చేసిన అంగన్వాడి టీచర్‌పై చర్యలు తీసి, దళిత అధికారికి న్యాయం చేయాలి. లేకుంటే మేము కూడా మౌనం వహించం అని వారు హెచ్చరించారు.

## త్రిబుల్ ఆర్ బాధితలకు న్యాయం జరిగే వరకు పోరాటం

### ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

### త్రిబుల్ ఆర్ భూ నిర్వాసితులకు ప్రభుత్వం తక్షణమే న్యాయం చేయాలి

### మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

### భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి

చౌటుప్పల్, విశాలభారతి:



మండలంలోని ఆర్డీవో కార్యాలయం ముందు త్రిబుల్ ఆర్ భూ నిర్వాసితులు పెద్ద సంఖ్యలో పాల్గొని ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం,మాజీ మునుగోడు శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే పళ్ళ వెంకట్ రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతా రాములు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనో హర్ రెడ్డి తదితరులు పాల్గొని భూ నిర్వాసితుల ధర్నాకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, నిర్వాసితులను ఉద్దేశించి మాట్లాడుతూ. ఎన్నో సంవత్సరాల నుండి భూములనే నమ్ముకుని వ్యవసాయం చేస్తున్న రైతులకు త్రిబుల్ ఆర్ వల్ల పూర్తిగా నష్టం జరుగుతుందని అన్నారు. రైతులు బాగుంటేనే దేశం బాగుంటుందని, రైతులకు అన్యా యం జరగకుండా భూమికి బదులు భూమి ఇవ్వా లని, లేదా ఆ భూమికి మార్కెట్ ధర చెల్లించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒక బడా దివిస్ పరిశ్రమ వల్ల అలైన్మెంట్ ను మార్చి రైతుల పొట్ట కొట్టడం సబబు కాదని అన్నారు. ప్రభుత్వం భూములు కోల్పోతున్న రైతులకు ఎంత ఇచ్చిన అది తక్కువనే అవు తుందని, వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయం జరిగేలా చూడాలని అన్నారు. త్రిబుల్ ఆర్ లో భూములు కోల్పోతున్న రైతులకు సిపిఐ పార్టీ అండగా ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. వారికి న్యాయం జరిగేంత వరకు వారితో పోరా టం చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కార్య క్రమంలో చౌటుప్పల్ మాజీ సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, బిజెపి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కైరం కొండ అశోక్, గిర్కాటి నిరంజన్ గౌడ్, రాష్ట్ర రైతు సంఘం నాయకులు బూరుగు కృష్ణారెడ్డి, మాజీ చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి,అధిక సంఖ్యలో త్రిబుల్ ఆర్ భూ నిర్వాసితులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

దేవరుప్పుల, విశాలభారతి:



మండలం కడవెండి గ్రామంలో మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించిన కుటుంబాలు రాములు తల్లి సోమక్క,వెంకన్న తండ్రి యాదయ్య, వెంకన్న తండ్రి నరసయ్య,భాషిపాక సోమయ్య, రాములు కొడుకు సందీప్,అంజయ్య కూతురు లక్ష్మి, బిక్షపతి కాలు విరిగి ఇంట్లో చికిత్స పొందుతుండగా వీరందరినీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారి చిత్రపటాలకు పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి, పరామర్శించి, వారికి మనోధైర్యాన్ని కల్పించి, ఆర్థిక సహాయం జేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు తాటిపల్లి మహేష్ నక్క రమేష్, దుబ్బాక రత్నాకర్ రెడ్డి, సుడిగెల హనుమంతు,జెరిపోతుల సాయిలు, పెద్ది రవీందర్, పంతం సోమయ్య, కాశ బోయిన మల్లేష్, సుడిగెల స్వామి, పెద్ది వెంకన్న, బాష్పాక రాములు, బాష్పాక ఉప్పలయ్య, పాముకుంట్ల శ్రీనివాస్, ఎండి షఫీ, మూడ రవి, ఆజ్మీరా రమేష్,దరగాని కృష్ణ, మాసంపల్లి మల్లాజీ, మండల అధ్యక్షులు తీగల దయాకర్ జిల్లా నాయకులు పళ్ళ సుందర్ రాంరెడ్డి,ఏల సుందర్, వంగా అర్జున్, జోగు సోమనసయ్య, గడ్డం రాజు,కుతాటి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
ఆదివారం
14.09.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## లక్ష్మీనరసింహస్వామి దర్శించుకున్న జిల్లా కలెక్టర్



**వలిగొండ, విశాలభారతి:**

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు శనివారం వలిగొండ మండలం వేములకొండలోని శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, దేవస్థానం అర్చకులు, వేదపండితులు వేదమంత్రోచ్చారణల మధ్య కలెక్టర్ కుటుంబానికి ఆశీర్వచనాలు అందించారు. దేవాలయ పరిసరాలు, ఆలయ అభివృద్ధి కార్యక్రమాలపై కలెక్టర్ ప్రత్యేకంగా ఆరా తీశారు. భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించే దిశగా సూచనలు ఇవ్వనున్నారు. ఈ సందర్శనలో ఎమ్మార్వో డి. దశరథతో పాటు దేవస్థానం సిబ్బంది కూడా పాల్గొన్నారు.



## 2025 ఈఎక్స్‌పిఒ పోస్టర్ ఆవిష్కరించిన ఎస్ఐ

**దేవరుప్పుల, విశాలభారతి:**

సెప్టెంబర్ 19,20,21తేదీలలో ఓం కన్వెన్షన్ నర్సింగ్ హైదరాబాద్ లో జరిగే ఫోటోగ్రఫీ ఫెస్టివల్,వర్క్ షాప్ అవార్డ్స్,ఫ్యాషన్ షో ఈఎక్స్ పిఓ లు జరగనుండగా దేవరుప్పుల మండల పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఎస్సై సృజన్ కుమార్ ఈఎక్స్ పిఓ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఇనుముల నాగరాజు, ఉపాధ్యక్షుడు నల్ల సతీష్ ,జిల్లా నాయకులు అమృతం ఆంజనేయులు,గుగులోతు నరేందర్,సీనియర్ నాయకుడు నల్ల లక్ష్మీపతి, నాయకులు బండారు యాదగిరి, గుమ్మడవెల్లి సోమేష్,కుటుంబ భరోసా ఇన్చార్జి వీరు నాయక్ ,వెంకట్, కుమార్, నరసింహ, అలీఫ్ తదితరులు పాల్గొన్నారు.



## పిల్లలను వెంటాడుతున్న కుక్కలు

### చర్యలు తీసుకోవాలని కావాలనీ వాసుల ఆందోళన

**జవహర్ నగర్, విశాలభారతి:**

స్కూల్ పిల్లలను వెంటాడి కరుస్తున్న కుక్కలు. గుంపులు గుంపులుగా ఉన్న కుక్కలను చూసి ఇంటి భయట అడుగు పెట్టాలంటేనే భయాందోళనకు గురవుతున్నారు జనాలు. దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని సంతోష్మా నగర్, ఎస్.వి నగర్, సాయిచంద్ర కాలనీ, అయ్యప్ప కాలనీ, మారుతీ నగర్తో పాటు మున్సిపల్ పరిధిలోని ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. కుక్కలు ఎటువైపునుండి వచ్చి అటాక్ చేస్తాయో అనే ఆందోళనతో డ్యూటీలకు వెళ్లే మహిళలు, స్కూళ్లకు, ట్యూషన్లకు వెళ్లి పిల్లలు, వారి తల్లులు కర్ర పట్టుకుని పోయే పరిస్థితి. మున్సిపల్ అధికారులు వారి విధులు ట్యాక్స్, కరెంట్ బిల్స్ లాంటి విషయాలలో మైకులు పెట్టి చాటింపు చేస్తారు ప్రతి నెల. ఆ సమయంలో కనిపించిన కుక్కల గుంపులను మాత్రం పట్టించుకోవడం లేదని వాపోతున్నారు కాలనీ వాసులు. ఇప్పటికైన దమ్మాయిగూడ మున్సిపల్ కమీషనర్ పట్టించుకుని కుక్కల బెడద నుండి ప్రమాదాలను నివారించాలని కోరుతున్నారు.

## పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు పదవిలో కొనసాగే హక్కు లేదు

### బిఆర్ఎస్ నేత సిందం శ్రీకాంత్

**శేరిలింగంపల్లి, విశాలభారతి:**



బిఆర్ఎస్ పార్టీ టికెట్ మీద గెలిచిన కొందరు ఎమ్మెల్యేలు పార్టీ ఓడిపోగానే తమ స్వార్ధ రాజకీయ ప్రయోజనాల కొరకు పార్టీకి వెన్నుపోటు పొడిచి అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారని,న్యాయవాది, హైదర్ నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,సిందం శ్రీకాంత్ విమర్శించారు.ఈ మేరకు శనివారం ఓ మీడియా సమావేశంలో అయన మాట్లాడుతూ..తమకు ఓటు వేసిన ప్రజలు చూస్తున్నారని కూడా సిగ్గు లేకుండా మీడియా ముందుకు వచ్చి మరీ నియోజకవర్గం అభివృద్ధి కోసం పార్టీ మారమని ప్రకటించారు. కాగా నేడు బిఆర్ఎస్ పార్టీ ఫిర్యాదుతో అనార్హత వేటు పడుతుందని భయంతో శాసనసభ స్పీకర్స్ కి తప్పుడు ప్రమాణ పత్రాలు సమర్పించి, ఆయా నియోజకవర్గాల ప్రజలను అపహాస్యం చేస్తున్నారని, ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారని భవిష్యత్తులో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు తగిన గుణపాఠం ప్రజలే చెప్తారని పేర్కొన్నారు.కనీసం ఇంగితం కూడా లేకుండా మేము బిఆర్ఎస్ పార్టీ లోనే ఉన్నామని పార్టీ మారలేదని బుకాయించడం సిగ్గుచేటని సిందం శ్రీకాంత్ విమర్శలు గుప్పించారు. బిఆర్ఎస్ పార్టీ మీద నమ్మకం తో వాళ్లకు ఓటు వేసిన గెలిపించిన ప్రజలను మోసం చేయడమే కాక,ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేసినట్టు ఎమ్మెల్యేగా తీరు ఉన్నట్లు ఆయన తీవ్రంగా ఆక్షేపించారు.పార్టీ ఫిరాయించిన వారికి ఎమ్మెల్యేలుగా కొనసాగే నైతిక హక్కు లేదని,10 మంది ఎమ్మెల్యేలు అందరూ ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు నిజంగానే బిఆర్ఎస్ పార్టీలో ఉంటే , పార్టీ రజతోత్సవ సభకు ఎందుకు హాజరు కాలేదని, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజు జెండా ఎందుకు ఎగరవేలేదని, తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన పార్టీ మీటింగ్ లకు ఎందుకు హాజరు కావట్లేదో ప్రజలందరూ గమనిస్తున్నారు అన్నారు.కాంగ్రెస్ ఫ్లెక్సీ లలో వారి ఫోటోలు ఎందుకు వేయించుకుంటున్నారని ఆయన నిలదీశారు.ఇప్పటికైనా పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు కు ఏమాత్రం ప్రజల మీద, ప్రజాస్వామ్యం పై గౌరవం ఉన్న , వారు వెంటనే రాజీనామా చేసి మళ్లీ ఎన్నికల్లో గెలిచి చూపించాలని ఆయన డిమాండ్ చేశారు.

## మేట ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం

**తొర్రూర్, విశాలభారతి:**



జాతీయ మాల మాహనాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ జాతీయ కార్యదర్శి యశోద భాస్కర్,జిల్లా అధ్యక్షులు చిటిమల్ల మహేష్ ఆదేశాలతో మేట (మాల ఎంప్లాయిస్ టీచర్స్ అసోసియేషన్) ఆధ్వర్యంలో పదోన్నతులు,ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన ఉపాధ్యాయులకు సన్మానం చేసిన జాతీయ మాల మహానాడు పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ రాకేష్ ఎనమాల.ఇటీవల ప్రభుత్వం కల్పించిన పదోన్నతులలో, పోలేపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పదోన్నతి పొందిన అనమాల యాకయ్య,స్కూల్ అసిస్టెంట్ తెలుగు పదోన్నతి పొందిన గంపల నవీన్, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు పొందిన అక్కపల్లి కుమారస్వామి, మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను పొందిన బేతమల్ల కృష్ణమూర్తి, సంద్ర రాములు ను మెటా సభ్యులతో కలిసి జాతీయ మాల మహానాడు పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ ఎనమాల రాకేష్, పట్టణ అధ్యక్షుడు గార అనిల్, కాంతయ్య,లక్ష్మి ప్రసన్న కుమార్ లు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెటా అధ్యక్షులు బూర్గుల రవి, ప్రధాన కార్యదర్శి ఎనమాల యాకయ్య మరియు కోశాధికారి బూర్గుల యాకమధు, గౌరవాధ్యక్షులు సిహెచ్ దర్గయ్య,పూర్వ అధ్యక్షులు పేరం ప్రవీణ్, శ్రీనివాస్ బాబు,రఘు, పుల్లయ్య, సింహాద్రి, నవీన్,మహేందర్,యాకయ్య,క్రిష్ణ మూర్తి, నర్సయ్య, సుధాకర్, అనిల్ మరియు పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




## బండ్లగూడ X రోడ్‌లో విజిబుల్ పోలీసింగ్

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**

రాచకొండ కమిషనర్ ఆదేశాల మేరకు, ఎల్‌బీ నగర్ డివిజన్ ఏసీపీ శ్రీ కృష్ణయ్య గౌడ్ ఆధ్వర్యంలో నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బండ్లగూడ X రోడ్ వద్ద విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ ప్రజలకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నియమాలు, సైబర్ క్రైమ్ నివారణ, సీసీటీవీ వినియోగం, డ్రగ్స్ ప్రభావం, మహిళలు,వృద్ధులు,పిల్లల భద్రతపై తీసుకోవలసిన జాగ్రత్తలు, అలాగే సమాజం పట్ల ప్రతి పౌరుడి బాధ్యతలపై ఆయన వివరించారు. ప్రతి పౌరుడూ "యూనిఫార్మ్ లేని పోలీస్" అని, నేర నియంత్రణలో అందరూ భాగస్వాములై సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించాలని ఏసీపీ సూచించారు. ఇటీవల గణేష్ నిమజ్జన కార్యక్రమం సాఫీగా జరిగేందుకు సహకరించిన ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ మక్బూల్ జానీ, ఎస్ఐ రమేష్, ఎస్ఐ దశరథ, ఎస్ఐ శివనాగప్రసాద్ సహా పలువురు కానిస్టేబుళ్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సేవా పక్షం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలి

### పల్లె కుమార్

**దేవరుప్పుల, విశాలభారతి:**

మండలకేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు బస్వ భాస్కర్ ఆధ్వర్యంలో సేవా పక్షం మండల సమావేశాన్ని నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథుడుగా జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె కుమార్ పాల్గొని సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ జన్మదినం సందర్భంగా పక్షం రోజుల పాటు మండల బూత్ కార్యక్రమాలు నిర్వహించాలని,అలాగే అక్టోబర్ రెండో తేదీన గాంధీ జయంతి సందర్భంగా గాంధీజీకి,అలాగే లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటానికి పుష్పాంజలులు ఘటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బాగాల నవీన్ రెడ్డి,జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి దుబ్బ రాజశేఖర్ గౌడ్,మండల సేవా పక్షం కన్వీనర్ నరసింహ చారి తదితరులు పాల్గొన్నారు.

## ముడుపులిస్తే అంతా ఓకే..!






### అవినీతి అధికారులకు డిపిఓ రక్షణ..?

### పంచాయతీ శాఖ విచారణలో "అరకోటి" నిర్ధారణ.

### చర్యలు తీసుకోవడంలో డిపిఓ కు పెద్దమొత్తంలో ముడుపులు..?

### పిడిఎస్యు జిల్లా కార్యదర్శి బానోత్ దేవేందర్ నాయక్.

**కురవి, విశాలభారతి:**

మహబూబాబాద్ జిల్లా కురవి మేజర్ గ్రామ పంచాయతీలో విధులు నిర్వహించిన ముగ్గురు అవినీతి అధికారులకు పొలిటికల్ పలుకుబడితో పాటు జిల్లా పంచాయతీ అధికారి రక్షణగా నిలుస్తున్నది. ముగ్గురు కార్యదర్శిలు అక్రమాలకు పాల్పడి అక్షరాలా రూ. 46,17,342 లక్షలు దుర్వినియోగం చేసింది నిజమేనని విచారలో తేలినా ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా అడ్డుకుంటున్నది. ఫలితంగా అరకోటి నిధులు దుర్వినియోగం చేసి, పాలనా పరంగా తప్పుడు నిర్ణయాలు తీసుకున్న సదరు అధికారులు జంకు, బొంకు లేకుండా దర్జాగా తిరుగుతూ..,విధులు నిర్వహిస్తూ పదోన్నతి పందుతున్నారు.మహబూబాబాద్ జిల్లా కురవి మేజర్ గ్రామ పంచాయతీ అవినీతికి కేరాఫ్ అడ్రాస్ గా మారింది. అడిగే వారు లేక పంచాయతీ అధికారులు ఇష్టం వచ్చినట్లుగా చేతివాటం చూపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి జనాభ ప్రాతిపదికన సంవత్సరానికి అభివృద్ధి పేరిట సుమారు అరకోటికి పైగా నిధులు మంజూరు అవుతాయి. వాటితోపాటు ప్రతి సోమవారం జరిగే వారాంతపు సంతా, తైబజార్, ఇంటి, నల్ల, షాపుల నుండి పన్ను ఇలా ఏడాదికి సుమారు కోటిన్నర నిధులు వస్తాయి. గ్రామ పంచాయతి ట్రెజరీలో ఉన్న నిధులు గ్రామ పంచాయతీ అధికారికే తెలుసు. తప్పుడు లెక్కలు వ్రాసిన అధికారులు నిధులను గోల్ మాల్ చేశారు.



## చిర్యాల్ లో అద్దరాత్రి దొంగల బీభత్సం

### వాహనాలు పార్క్ చేయాలి అంటే భయపడుతున్న ప్రజలు.

**కీసర,విశాల భారతి:**

కీసర పోలీస్ స్టేషన్ పరిధి చిర్యాల్ లో గురువారం అర్ధరాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు.చిర్యాల్ గట్టు మైసమ్మ ఆలయం గుడి తలుపులు పగులకొట్టి అమ్మవారి ముక్కుపుడక,హుండీ,నాలుగు గుడి గంటలు ఎత్తుకెళ్లిన దుండగులు.అలాగే ద్విచక్ర వాహనాలపై వచ్చి ఇంటి ముద్దు ఉన్న వాహనాల నుండి బ్యాటరీలు కూడా ఎత్తుకెళ్లిన దుండగులు.ఇంటి ముందు రాత్రి సమయంలో వాహనాలు పార్క్ చేయాలి అంటే భయపడుతున్న ప్రజలు.గతంలో కూడా ఇదే విధంగా పలు మరులు వాహనాల్ బ్యాటరీలు ఎత్తుకెళ్లిన సంఘటనలు ఉన్నాయి.కీసర సి ఐ ఆంజనేయులు మాట్లాడుతూ మండలంలో నిఘా మరియు గస్తీ ప్రతిష్టం చేస్తాం చేస్తాము అని తెలిపారు.అలగే ప్రజలు అర్ధరాత్రి సమయంలో ఇంటి ముందు ఎవరైన అనుమాస్పదంగా తిరిగిన డోర్ కొట్టిన వెంటనే 100 కి డైయిల్ చేయాలి అని కోరారు.త్వరలో దోగతనలకు పాల్పడ వారిని పట్టుకుంటాం అని తెలిపారు.ఇప్పటికే నాలుగు టిమ్ లు తిరుగుతున్నాయి అని అన్నారు



## 13 నుండి రైతాంగ సాయుధ పోరాటాలు

**దేవరుప్పుల, విశాలభారతి:**

సీపీఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా దేవరుప్పుల మండలకేంద్రంలోని జనగామ-సూర్యాపేట రహదారి ప్రాంగణంలో ఉన్న షేక్ బందగీ స్తూపం వద్ద సీపీఐ మండల కార్యదర్శి జీడి ఎల్లయ్య అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా సిపిఐ కార్యదర్శి,మాజీ ఎమ్మెల్యే సిఎచ్.రాజారెడ్డి పాల్గొని జెండా ఆవిష్కరించి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు షేక్ బందగీ స్తూపానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులను స్మరించుకుంటూ సెప్టెంబర్ 13 నుండి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాలను జరుపుకుందామని, దేశంలో కార్మిక,కర్షక,శ్రామిక జన రాజ్య స్థాపనకు ప్రజాస్వామిక విప్లవమే లక్ష్యంగా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతాంగ సహాయ కార్యదర్శి బిళ్ళ తిరుపతి రెడ్డి,ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఆకుల శ్రీను, మహిళా సమాఖ్య కార్యవర్గ సభ్యురాలు సుగుణమ్మ,మండల సీపీఐ నాయకులు, ఆయా సంఘాల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## షీ టీం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు

**చౌటుప్పల్, విశాలభారతి:**





పట్టణ కేంద్రంలోని వివిఆర్ ఫంక్షన్ హాల్ లో షీ టీం ఆధ్వర్యంలో ట్రినిటీ స్కూల్ ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకువిద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ డివిజన్ షీ టీం ఇన్చార్జ్ ప్రభు చరణ్ పాల్గొని ప్రధానంతరం వారు మాట్లాడుతూ బాలికలకు రక్షణగా షీ టీం పని చేస్తుందని అలాగే బాలికలు మీకు ఎవరైనా ర్యాగింగ్ మరియు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడినట్లయితే మాకు ఇన్ఫర్మేషన్ ఇవ్వాల్సిందిగా తెలిపారు. షీ టీము ఎల్లప్పుడూ బాలికలకు మరియు మహిళల కు రక్షణ కవచంగా ఉంటుందని అన్నారు. బాలికలు ధైర్యంగా సమాజంలో మెలగాలని, విద్యార్థులలో సోషల్ మీడియాలో ఫోటోలతో డీపీలు పెట్టవద్దని, తెలియని వ్యక్తులతో చాటింగ్ చేయవద్దని అయన వివరించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఎస్సై అజయ్ భార్గవ్ ట్రినిటీ పాఠశాల చైర్మన్ కెవిబి కృష్ణారావు, ఉపాధ్యాయులు శివరాణి,శివాని శ్రీదేవి,అవనిజ,అలివేలు,సౌజన్య సంధ్యారాణి,ఇందు శ్రీ,నోవా శ్రీ,వెంకటేష్ నరేష్ బిందు తదితరులు పాల్గొన్నారు.

## 2025 చివరి నాటికి లాంచ్ అయ్యే కొత్త కార్లు

2025 ప్రారంభమై ఇప్పటికే ఎనిమిది నెలలు పూర్తయింది. ఇప్పటికే లెక్కకు మించిన కొత్త కార్లు, అప్డేటెడ్ కార్లు లాంచ్ అయ్యాయి. కాగా ఈ ఏడాది లాంచ్ కావడానికి మరికొన్ని కార్లు సిద్ధంగా ఉన్నాయి. కొత్త కారు కొనాలని ఎదురుచూస్తున్న వాళ్లకు.. అవి బహుశా మంచి ఎంపిక కావొచ్చు. జీఎస్టీ సంస్కరణలు కూడా ధరలను కొంత తగ్గేలా చేస్తాయి.మారుతి సుజుకి కొత్త విక్టోరిస్.. ఇప్పటికే షోరూమ్‌లకు రావడం ప్రారంభించింది. కాగా దీని ధరలను ఇంకా అధికారికంగా వెల్లడించలేదు. ఈ కారు లెవెల్ 2 ఏడీఏఎస్ ఫీచర్స్ కూడా పొందుతుంది. విక్టోరిస్ మూడు పవర్‌ట్రెయిన్ (పెట్రోల్ మైల్డ్ హైబ్రిడ్, స్ట్రాంగ్ హైబ్రిడ్, పెట్రోల్-ఎంపికలలో లభిస్తుంది.టాటా పంచ్ ఫేస్‌లిఫ్ట్ కూడా అక్టోబర్‌లో లాంచ్ అయ్యే అవకాశం ఉంది. ఇందులో చిన్న డిజైన్ మార్పులు, అప్డేటెడ్ ఫీచర్స్ ఉండనున్నాయి. నవంబర్‌లో టాటా సియెర్రా ఈవీ లాంచ్ అయ్యే అవకాశం ఉంది. ఇది హారియర్ ఈవీ మాదిరిగా ఉండనున్నట్లు సమాచారం.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
ఆదివారం
14.09.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
6
vishalabharathi Telugu Daily
GENERAL NEWS



# టిప్పర్ ఢీకొని సాఫ్ట్ వేర్ ఉద్యోగి మృతి

### లారీ డ్రైవర్ నిర్లక్ష్యంతో ఒక్క నిండు ప్రాణం బలి

**కీసర, విశాలభారతి :**

కీసర పోలీస్ స్టేషన్ పరిధి తిమ్మాయిపల్లిలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది ఈ ప్రమాదంలో ఒక్కరు మృతిచెందరు. వివరాల్లోకి వెళ్తే శనివారం ఉదయం ఎల్లారెడ్డి గూడకు చెందిన గౌరవ్ (32) సాఫ్ట్ వేర్ ఉద్యోగి తన కారులో తిమ్మాయిపల్లి నుండి కీసర వైపుకు వస్తుండగా ఎదురుగా వచ్చిన టిప్పర్ గౌరవ్ కారును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో గాయపడిన గౌరవ్ నీ స్థానికులు వెంటనే 108 లో చికిత్స నిమిత్తం గాంధీ హాస్పిటల్ కి తరలించారు. మధ్యాహ్నం చికిత్స పొందుతూ మృతి చెందిన గౌరవ్. టిప్పర్ డ్రైవర్ ఎల్లప్పను అదుపులోకి తీసుకున్న పోలీసులు. ఈ మధ్య కాలంలో టిప్పర్ లారీల కింద పడి చనిపోవడం ఈది రెండోవ సారీ. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న కీసర పోలీసులు. ఈ మధ్య అర్ధరాత్రి సమయంలో మట్టి లారీలు, హెవీ కంకర లోడ్డు లారీలు రాత్రి సమయంలో నడపడంతో ఈ ప్రమాదాలు జరుగుతున్నాయి అని అంటున్న ప్రజలు. అసలు జిల్లాలో మైనింగ్ వ్యవస్థ ఉందా ఉంటే రాత్రి వేళల్లో అక్రమంగా మట్టి త్వకలు జరుపుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.



# పంట కాలువను పరిశీలించిన కాంగ్రెస్ నేతలు

**వాజేడు, విశాలభారతి:**

వాజేడు మండల మొరుమూరు గ్రామపంచాయతీ పరిధి పాలెం వాగు ఫ్లడ్ కెనాల్ ను శుక్రవారం కాంగ్రెస్ నేతలు పరిశీలించారు. వెంకటాపురం మండలం పాలెం వాగు కెనాల్ ను వాజేడు మండలం మొరుగురు గ్రామపంచాయతీ పరిధి అరుగుంటపల్లి గ్రామం నుండి కొత్తచెరువు కి మలిస్తే మూడు గ్రామాల గిరిజన రైతులకు సుమారు 1000 ఎకరాల సాగుకు నీరు ఉపయోగపడుతుందని రైతులు అన్నారు. ప్రభుత్వం నుండి రైతులకు సహాయంగా కోటి రూపాయలు మంజూరు చేయించడానికి భద్రాచలం ఎమ్మెల్యే దృష్టికి కాంగ్రెస్ పార్టీ నేతలు తీసుకెళ్లన్నట్లుగా తెలిపారు. మూడు గిరిజన గ్రామాల రైతులకు ఈ కెనాల్ ద్వారా నీరు పంటలకు అందించడంతో నష్టం కలగకుండా కాపాడవచ్చు అని అధికారులు దీనిపై దృష్టి సారిస్తే తక్కువ మొత్తంతో ఎక్కువమంది రైతులకు సాగు నీరు అందించడంతో రైతు పంటకు ఉపయోగపడుతుందని రైతులు ఆందోళన చెందవద్దని తమ వంతు సహాయ సహసరాలు అందిస్తామని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్, శ్రీరాముల రమేష్, పశువుల లక్ష్మణ్, చిట్టెం గాంధీ,,కోరం నర్సయ్య, తుమ్మ చందర్రావు,తుమ్మ వేణు,చింత శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



# జాతి ఆత్మగౌరవ మహా ర్యాలీకి పిలుపు

### బయ్యారం జేఏసీ నాయకులు బాబు

**బయ్యారం, విశాలభారతి:**

లంబాడి జాతిపై కొంతమంది రాజకీయ నాయకులు చేస్తున్న అబద్ధపు ప్రచారాలు, కుట్రలను తిప్పికొట్టేందుకు జాతి ఆత్మగౌరవ పోరాటంలో భాగంగా సెప్టెంబర్ 14న ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో "జాతి ఆత్మగౌరవ మహా ర్యాలీ" నిర్వహించనున్నట్టు బయ్యారం లంబాడి జేఏసీ ప్రకటించింది. ఈ సందర్భంగా లంబాడి సోదరులు వేలాదిగా తరలి వచ్చి జాతి గౌరవానికి బలమైన కట్టెర్ర వేయాలని పిలుపునిచ్చారు. జాతి చరిత్ర, సంప్రదాయాలను కాపాడుకోవడం అందరి బాధ్యతని గుర్తుచేశారు. ఈ సమావేశంలో జేఏసీ నాయకులు భూక్య బాబు నాయక్, అజ్మీరా రూప్లా నాయక్, మాలోతు బద్రు నాయక్, బానోతు రవీందర్ నాయక్, జరుప్లా శ్రీను నాయక్, అజ్మీర కోటేశ్వరరావు నాయక్, భూక్య రవి నాయక్, ఇస్లావత్ వీరన్న నాయక్, రవి నాయక్ మహేష్ నాయక్ తదితరులు పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు



# ధనలక్ష్మిని పరామర్శించిన కల్లుగీత కార్మికులు

**దేవరుప్పుల, విశాలభారతి:**

దేవరుప్పుల మండలం రాంభోజీ గూడెం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు పరీదుల. భాస్కర్ భార్య ధనలక్ష్మి చెయ్యి విరిగి చికిత్సపొందుతున్న తరుణంలో వారి ఇంటికి వద్దకు వెళ్లి పరామర్శించిన కల్లుగీత కార్మిక సంఘం. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కంకటి రాజన్న, జిల్లా ఉపాధ్యక్షులు జొన్నగోని. శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు గనగోని రమేష్, బసవగని మహేందర్, బుషిగంపుల సమ్మయ్య, వడ్లకొండ వెంకటేష్, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ సురుగు రాజేష్, మొలుగూరి సంతోష్, నారగోని లింగమూర్తి, తదితరులు పాల్గొని, వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ధైర్యాన్ని అందించారు.

## భౌతిక దేహానికి నివాళులర్పించిన నల్ల శ్రీరామ్



**దేవరుప్పుల, విశాలభారతి:**

మండలం, నీర్మాల గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు కామ్రేడ్ నల్ల మల్లయ్య అనారోగ్యంతో మరణించగా ఈ రోజు వారి ఇంటికి వెళ్ళి వారి భౌతిక దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్,కొడకండ్ల ఏఎంసి చైర్మెన్ నల్ల ఆండాలు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చింతల రవీందర్ రెడ్డి,మండల,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# అమరుల త్యాగాలని స్మరించుకుందాం

### సిపిఐ పార్టీ నాయకులు

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**



నిజాం నిరంకుశ పాలన, భూస్వామ్య అధిపత్య భావజాలానికి వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అమరులైన వీరుల త్యాగాలను ఎల్లప్పుడూ గుర్తు చేసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) అబ్దుల్లాపూర్ మెట్ మండల ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ అజ్మీరా హరిసింగ్ నాయక్, సిపిఐ మాజీ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్ అన్నారు. సాయుధ పోరాట వారోత్సవాల భాగంగా రావి నారాయణ రెడ్డి ఫేజ్%-%1లో నిర్వహించిన కార్యక్రమానికి వీరు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభంలో సిపిఐ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అజ్మీరా హరిసింగ్ నాయక్ , భారతదేశం మొత్తం స్వాతంత్ర్యం వచ్చినా కూడా తెలంగాణ ప్రాంతం నిజాం రాచరిక పాలనలో నలిగిపోయిందని గుర్తుచేశారు. ఆ సమయంలో కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో సాగిన సాయుధ పోరాటం ఫలితంగా వేలాది గ్రామాలు విముక్తి పొందాయని, లక్షల ఎకరాల భూములు రైతులకు తిరిగి దక్కాయని తెలిపారు. నిజాం పాలనను సాయుధ పోరాటం ద్వారానే వంచగలిగామని, ఆ అమరుల త్యాగాల వల్లే తెలంగాణ ప్రాంతం విముక్తి సాధించగలిగిందని పేర్కొన్నారు."భూమి లేని వారికి భూమి, పేదలకు కూడు,గూడు,బట్ట,ఉపాధి వంటి మౌలిక వసతులు కల్పించాలి. ప్రజల హక్కుల సాధన కోసం పోరాటాలు కొనసాగించడం సిపిఐ ధ్యేయం" అని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు, మాజీ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, మండల సహాయ కార్యదర్శి కేతరాజు నరసింహ, మాసయ్య, కలమంద కాసిం, కురుమయ్య, అనుష, స్వామి, బాలపిర్, బాల్ ఎల్లయ్య, కాశయ్య, శ్రీను, చిన్నమ్మ, పద్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సీతారాం ఏచూరి ఆశయ సాధన కోసం కృషి చేయాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం

**మునుగోడు, విశాలభారతి:**



భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో ప్రధమ పాత్ర పోషించిన వ్యక్తి కామ్రేడ్ సీతారాం ఏచూరి అని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు . శుక్రవారం సిపిఎం జాతీయ మాజీ కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కమ్యూనిస్టు కార్యకర్త సీతారాం ఏచూరి ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు .దక్షణాది రాష్ట్రాలలో కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి ఎంతగానో కృషి చేసిన నాయకుడిగా ఢిల్లీ యూనివర్సిటీలో ఎస్ఎఫ్ఐ ఉద్యమంలో గొప్ప నాయ కుడిగా ఆల్ ఇండియా కార్యదర్శిగా పని చేసినారు అని తెలిపారు. సిపిఎం ఆల్ ఇం డియా కార్యదర్శిగా పనిచేస్తూ వారు మరణించడం జరిగి ందని తను విద్యార్థి దశ నుండే పీడిత ప్రజలని ఏకం చేయడం కోసం , శ్రామిక వర్గాల కోసం అహర్నిశలు పోరాటాలు చేసినటువంటి వ్యక్తి అని అన్నారు . ప్రపంచ దేశాలలో కమ్యూనిస్టులని ఏకం చేయడం కోసం కృషి చేసిన వ్యక్తి తెలుగు రాష్ట్రాల్లో పుట్టి ప్రపంచ దేశాల కమ్యూనిస్టులను ఏకం చేయడం కోసం కృషి చేసినటువంటి వ్యక్తి అలాంటి గొప్ప వ్యక్తి మన మధ్య లేకపోవడం పార్టీకి తీరని లోటుని వారి ఆశయ సాధన కోసం ప్రతి కమ్యూనిస్టు కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్, మం డల కమిటీ సభ్యులు మిర్యాల భరత్, యాస రాణి శ్రీను,వేముల లింగస్వామి,వడ్లమూడి హను మయ్య, కట్ట లింగస్వామి , కొంక రాజయ్య , బొడ్డుపల్లి నరేష్ , యాస రాణి వంశీ , యాట శ్రీకాంత్, సింగారం, మహేందర్ తదితరులు ఉన్నారు .

# ఉధృతంగా ప్రవహిస్తున్న మూసీ నది

### నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**రాజేంద్రనగర్,విశాలభారతి:**



ఉస్మాన్ సాగర్ యొక్క జలాశయం ఆరు గేట్లు మరియు హిమాయత్ సాగర్ నాలుగు గేట్లు ఎత్తడం జరిగింది. గేట్లు ఎత్తడంతో నీటి ప్రవాహం ఉధృతంగా ప్రవహిస్తుంది. వివరాల్లోకి వెళితే.. వికారాబాద్ మరియు రంగారెడ్డి జిల్లాలో పలు ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు హైదరాబాదుకు మంచినీటిని అందించే జంట జలాశయాలకు నీటి ప్రవాహం పెరగడంతో జంట జలాశయాలు నిండుకుండలా మారిపోయాయి ఈ సందర్భంగా ఇరిగేషన్ అధికారులు హిమాయత్ సాగర్ యొక్క నాలుగు గేట్లను ఉస్మాన్ సాగర్ యొక్క ఆరు గేట్లను ఐదు మీటర్ల మేర పైకెత్తి జలాశయాలలోని నీటిని దిగువ ప్రాంతానికి విడుదల చేయడం జరిగింది ఈ రెండు జంట జలాశయాలనుంచి నీటిని వదలడంతో హైదరాబాద్ మధ్యగుండా ప్రవహిస్తున్న మూసీ నది ప్రవాహం పెరగడం జరిగింది దీని వలన మూసి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సంబంధిత అధికారులు సూచిస్తు న్నారు. ఇంకా రెండు రోజులు భారీ వర్షాలు ఉన్న నేపథ్యంలో లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు.

# రెచ్చి పోయిన మాజీ కౌన్సిలర్ పద్మరావు

**రాజేంద్రనగర్, విశాలభారతి:**



మణికొండలోని కాలనీ జనరల్ బాడీ మీటింగ్ లో కాలనీ వాసుల పై మాజీ కౌన్సిలర్ పద్మారావు బూతులు తిడుతూ స్టేజ్ పై నుండి దిగి రాజ్ కుమార్ అనే వ్యక్తి పై దాడిచేసి పిడి గుద్దుల వర్షం కురిపించాడు. అడ్డువచ్చిన వారిపై సహితం దాడి చేసిన పద్మ రావు. అతని తో పాటు పది మంది వచ్చి దాడి చేశారంటూ ఆరోపణ రాజ్ కుమార్. చేతికి కడియం వేసుకొని తల పై దాడి. తీవ్రంగా గాయపడ్డ రాజ్ కుమార్ కర్రలు తీసుకొని వచ్చిన పద్మ రావు అనుచరులు ఒక్కసారిగా హంగామా సృష్టించారు. పద్మారావు వేంకటేశ్వర కాలనీ అసోసియేషన్ పేరుతో డబ్బులు దండు కున్నార ంటూ ఆరోపన చేయడం జరిగింది. జనరల్ బాడీ మీటింగ్ లో ఆశోషియేషన్ సభ్యులను నిలదీసిన కాలనీ వాసులు ఈ విషయం పై ఒక్కారిగా రెచ్చి పోయిన మాజీ కౌన్సిలర్ పద్మ రావు వేంకటేశ్వర కాలనీ అసోసియేషన్ పేరుతో అక్రమాలు చేశారంటూ కాలనీ వాసుల ఆరోపణ రెండుగా చీలిపోయిన అస్సోషియేషన్. ప్రెసిడెంట్ ఉపేంద్ర రెడ్డి తో పాటు బాడీ సభ్యులు అవినీతికి పాల్పడ డారని ఆరోపణ చేయడంతో ఆ విషయంపై నిల దీస్తే బెదిరింపులు చేస్తున్నాడని ఆరోపిస్తున్నారు.

# కాంగ్రెస్ మండల అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

**ఆర్మూర్, విశాలభారతి:**



డొంకేశ్వర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూమేష్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. జన్మదినం సందర్భంగా ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి సమక్షంలో కేక్ కట్ చేయించి శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో నందిపేట మండల అధ్యక్షులు మంద మహిపాల్, సీనియర్ నాయకులు మోర్తాడ్ భోజా రెడ్డి, పండిత్ పవన్, భీమ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.




# ఒకట్రెండు నెలల్లో కృత్రిమ మేధ ఇన్నోవేషన్ హబ్

### పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి శ్రీధర్ బాబు

### బీఎన్ఐ అతిపెద్ద ఎంఎస్ఎంఈ ఎక్స్‌పో ప్రారంభం

**రాజేంద్రనగర్, విశాలభారతి:**

ఒకట్రెండు నెలల్లో కృత్రిమ మేధ ఇన్నోవేషన్ హబ్ అనే పెద్ద ప్లాట్‌ఫారాన్ని ఏర్పాటు చేసే ప్రక్రియలో ఉన్నామని పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఇది ఎంఎస్ఎంఈలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ప్రపంచంలో అతిపెద్ద వ్యాపార నెట్వర్కింగ్, వ్యాపార రిఫరల్ సంస్థ అయిన బిజినెస్ నెట్వర్క్ ఇంటర్నేషనల్ (బీఎన్ఐ) ఆధ్వర్యంలో శంషాబాద్ ఎస్ఎస్ కన్వెన్షన్‌లో 'బీఎన్ఐ వాంటేజ్ గోనాట్ 2025' పేరుతో ఏర్పాటు చేసిన ఎంఎస్ఎంఈ ఎక్స్‌పోను ఆయన శనివారం ప్రారంభించారు. ఇది తెలుగు రాష్ట్రాల్లో అతిపెద్ద ఎంఎస్ఎంఈ ఎక్స్‌పో, సెమినార్ అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని బీఎన్ఐ హైదరాబాద్ నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెద్ద సంస్థలతో పోటీపడేందుకు ఎంఎస్ఎంఈలకు సమానమైన వేదికను కల్పించాలనే లక్ష్యంతో పని చేస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రం ఒక యువ రాష్ట్రంగా దేశంలో తొలి ఎంఎస్ఎంఈ పాలసీ రూపొందించిందన్నారు. ఇది సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల పట్ల మా ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు నిదర్శనమని తెలియజేశారు. దేశంలో పెద్ద సంఖ్యలో ప్రజలకు ఉపాధి కల్పించేది, వేతనాలు అందించేది ఇవేనన్నారు. కార్యక్రమంలో బీఎన్ఐ హైదరాబాద్ ఏరియా డైరెక్టర్ టీ సతీష్ కుమార్, శ్రీ ఆదిత్య కెడియా రియల్టర్స్ ఎల్ఎల్పీ విష్ణు కుమార్ కెడియా, ఓపీపీఈఐఎన్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ అల్లూరి శ్రీనివాస్ రాజు, క్వాంట్రా క్వార్ట్జ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్ చంద్ర జైన్ తదితరులు పాల్గొన్నారు.




# పండితులకు పదోన్నతులు ఇవ్వాలి

### రంగారెడ్డి అధ్యక్షుడు పుట్టపాక ప్రవీణ్ కుమార్

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**

ప్రభుత్వ పాఠశాలల పదోన్నతులలో మిగిలి పోయిన ఖాళీలకు అర్హత కలిగిన ఉపాధ్యాయులకు వెంటనే పదోన్నతి ఇవ్వాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం(ఎస్టయూ) రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పుట్టపాక ప్రవీణ్ కుమార్ అన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన ఎస్టియూ ఇబ్రహీంపట్నం సెక్టార్ సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ఉపాధ్యాయులను ఉద్దేశించి వారు మాట్లాడారు. గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా, ఉన్నత పాఠశాల సబ్జెక్ట్ ఉపాధ్యాయులుగా చాలా ఖాళీలు మిగిలిపోయాయని వాటికి పదోన్నతి కల్పించాలని వారు కోరారు. సంవత్సరం పాటు పదోన్నతులు ఇవ్వకపోతే చాలా మంది ఉపాధ్యాయులు పదవీ విరమణ పొందుతారని ఆవేదన వ్యక్తం చేశారు. గత పది సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయ, ఉద్యోగుల జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ ను తిరిగి ఏర్పాటు చేయడం పట్ల సంతోషం వెలిబుచ్చారు. ఎస్టీయూ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సత్తు పాండురంగారెడ్డి మాట్లాడుతూ 317 జీఓ ద్వారా నష్టపోయిన స్థానికులకు న్యాయం చేయాలని కోరారు. అన్ని ఆసుపత్రిలలో పనిచేసే విధంగా హెల్త్ కార్డులను వెంటనే ఇవ్వాలని అన్నారు. సిపిఎస్ రద్దు చేసి, క్రమం తప్పక డిఏ లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. టెట్ విషయంలో ఏర్పడిన గందరగోళానికి ప్రభుత్వమే ముగింపు పలకాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఇబ్రహీంపట్నం ప్రాంతం నుండి ఈ మధ్య కాలంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి పొందిన కంబాలపల్లి జగన్మోహన్ రెడ్డిని ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ టిఎఫ్ ఉపాధ్యక్షులు పరమేష, ఎస్టియూ రాష్ట్ర, జిల్లా నాయకుడు శ్రీనివాసరావు, బాలకృష్ణ, శ్రీనివాస్, మల్గ మల్లేష్, తిరుమలేష్, రాజు, భాస్కర్ నాయక్, నారాయణరెడ్డి, పాండు, లింగం, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
ఆదివారం
14.09.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com


# వాహనాల బహిరంగ వేలం



## ఎక్సైజ్ శాఖ ప్రకటన

**మహబూబాబాద్, విశాలభారతి:**

మహబూబాబాద్ స్టేషన్ పరిధిలో గత కొంత కాలంగా సారాయి, బెల్లం అక్రమ రవాణాలో పట్టుబడిన అనేక వాహనాలను ప్రభుత్వ ఆదేశాల మేరకు బహిరంగ వేలం ద్వారా విక్రయించనున్నట్లు జిల్లా ఎక్సైజ్ శాఖ స్పష్టం చేసింది. ఈ వేలం కార్యక్రమం వరంగల్ ఉప కమిషనర్ జి. అంజన్ రావు మార్గదర్శకత్వంలో, మహబూబాబాద్ జిల్లా ఎక్సైజ్ అధికారి బి. కిరణ్ పర్యవేక్షణలో, సెప్టెంబర్ 17వ తేదీ బుధవారం ఉదయం 10 గంటలకు ఎక్సైజ్ కార్యాలయం ప్రాంగణంలో నిర్వహించబడనుంది అని మహబూబాబాద్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ జి. చిరంజీవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ %-% "ప్రభుత్వానికి ఆదాయం వచ్చే విధంగా మరియు చట్టవ్యతిరేక కార్యకలాపాలకు ఉపయోగపడిన వాహనాలను శాశ్వతంగా ఉపయోగం నుండి తొలగించేందుకు ఈ బహిరంగ వేలం ఏర్పాటు చేశాం. ప్రజలు పారదర్శకంగా పాల్గొనేందుకు అన్ని ఏర్పాట్లు చేశాం. వేలంలో పాల్గొనదలచిన వారు వాహనం విలువలో సగం మొత్తాన్ని డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో సమర్పించడం తప్పనిసరి. ఒక్కో వాహనానికి విడిగా డిమాండ్ డ్రాఫ్ట్ సమర్పించాలి. అలాగే ఆధార్ కార్డు ప్రతితో దరఖాస్తు చేసుకోవాలి" అని తెలిపారు. దరఖాస్తుల స్వీకరణ సెప్టెంబర్ 14వ తేదీ నుండి 16వ తేదీ వరకు ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుందని ఆయన వివరించారు. ఆసక్తి ఉన్న వారు తప్పనిసరిగా గడువులోపు దరఖాస్తులు చేసుకోవాలి" అని ఇన్స్పెక్టర్ జి. చిరంజీవి తెలిపారు.

## కార్పొరేటర్ పర్యవేక్షణలో కుమ్మరి కుంట పరిశుభ్రత



**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**

హయత్‌నగర్ పాత గ్రామంలో ఉన్న కుమ్మరి కుంట వర్షపు నీటితో నిండి అలుగు పారడంతో పరిసర ప్రాంతాల్లో చెత్తాచెదారం పేరుకుపోయింది. ఈ పరిస్థితిని గమనించిన స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి స్వయంగా పర్యవేక్షణ చేస్తూ, కుంట చుట్టుపక్కల ఉన్న గుర్రపు డెక్క మరియు చెత్తను శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. "మరో వారం రోజుల్లో బతుకమ్మ పండుగ జరగనుంది. మహిళలు స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నాం అని. కుమ్మరి కుంట పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా అధికారులు తగిన చర్యలు చేపట్టాలని సూచించారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏంటమాలజి ఏ ఇ రవీందర్, సూపర్వైజర్ కుమార్, స్థానిక డివిజన్ బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా ఐఎఫ్‌డబ్ల్యుజే బలోపేతం

### జాతీయ సమావేశాల్లో వక్తల పిలుపు

### జర్నలిస్టుల సమస్యలపై సమిష్టి పోరాటం అవసరం

### జోధ్‌పూర్‌లో ముగిసిన ఐఎఫ్‌డబ్ల్యుజే జాతీయ మహాసభలు

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**




జర్నలిస్టుల హక్కుల ఉద్యమానికి సుదీర్ఘ చరిత్ర కలిగిన ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐఎఫ్‌డబ్ల్యుజే) ను దేశవ్యాప్తంగా బలోపేతం చేయాలని, జర్నలిస్టుల సమస్యల సాధనకు సమిష్టిగా పోరాడాలని జాతీయ సమావేశాల్లో పలువురు నేతలు పిలుపునిచ్చారు. రాజస్థాన్‌లోని జోధ్‌పూర్‌లో మూడు రోజుల పాటు ఉత్సాహభరితంగా జరిగిన ఈ మహాసభలు శనివారం ముగిశాయి. దేశవ్యాప్తంగా 15 రాష్ట్రాల నుంచి సుమారు 500 మంది ప్రతినిధులు హాజరైన ఈ సమావేశాల్లో జర్నలిస్టుల వేజ్ బోర్డు, సీనియర్ జర్నలిస్టుల పెన్షన్ స్కీం, రైల్వే రాయితీ పాస్, జర్నలిస్టుల రక్షణ చట్టం వంటి కీలక అంశాలతో పాటు ఆయా రాష్ట్రాల జర్నలిస్టుల ప్రత్యేక సమస్యలపై విశ్లేషణాత్మక చర్చలు జరిగాయి. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి జాతీయ స్థాయిలో కార్యాచరణ రూపొందించాలని పలు రాష్ట్రాల నేతలు సూచించారు. ఈ సమావేశాల్లో తెలంగాణ జర్నలిస్టుల సమస్యలు కూడా ప్రస్తావనకు వచ్చాయి. ఐఎఫ్‌డబ్ల్యుజే వర్కింగ్ కమిటీ సభ్యుడు, టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ.. "తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలు సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్నాయి. గత ప్రభుత్వం జర్నలిస్టులను పూర్తిగా విస్మరించింది. ప్రస్తుత ప్రభుత్వం కూడా సమస్యలను పరిష్కరించకుండా జాప్యం చేస్తోంది. జర్నలిస్టులకు ఉద్యోగ భద్రత, శారీరక రక్షణ లేకపోవడం, మీడియా సంస్థల్లో 80% మంది జర్నలిస్టులకు వేతనాలు అందకపోవడం పెద్ద సమస్య" అని తెలిపారు. అలాగే కొత్త ప్రభుత్వం రెండేళ్లు అవుతున్నా కనీసం అక్రెడిటేషన్ కార్డులు కూడా ఇవ్వలేదని, పైగా చిన్న, మధ్య తరహా పత్రికలకు అన్యాయం చేసేలా కొత్త జీవో తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. జర్నలిస్టులకు నష్టం జరిగితే తమ సంఘం ఊరుకోదని హెచ్చరించారు. సమావేశంలో రాజస్థాన్ రాష్ట్ర మంత్రి కె.కె. విష్ణోయ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఐఎఫ్‌డబ్ల్యుజే జాతీయ ఉపాధ్యక్షుడు ఉపేంద్ర సింగ్ రాథోడ్ నేతృత్వంలో జరిగిన ఈ సమావేశాల్లో పోకరన్ ఎమ్మెల్యే మహంత్ ప్రతాప్ పూరి, జోధ్‌పూర్ మేయర్ వనితా సేథ్, బీజేపీ నగర అధ్యక్షుడు రాజేంద్ర పలివాల్, పోలీస్ కమిషనర్ ఓంప్రకాష్ పాశ్వాన్, జిల్లా కలెక్టర్ గౌరవ్ అగర్వాల్, జిల్లా మండలి సిఇఒ ఆశిష్ మిశ్రా, సాధ్వి ప్రీతి ప్రియవంద, మాజీ ఎమ్మెల్యే మనీషా పన్వర్, మార్వాడ్ రాజ్‌పుత్ సభ అధ్యక్షుడు హనుమాన్ సింగ్ ఖంగ్తా, సీనియర్ జర్నలిస్టులు ఆయేషా ఖనం, అమిత్ భట్ పాల్గొన్నారు. అలాగే ఐఎఫ్‌డబ్ల్యుజే జాతీయ ప్రధాన కార్యదర్శి విపిన్ ధులియా, కార్యదర్శులు విశ్వదేవ్ రావు, పులిపలుపుల ఆనందం, శాంతకుమారి, కోశాధికారి మోహన్ కుమార్, రజత్ మిశ్రా, టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు వల్లాల జగన్, బండి విజయ్ కుమార్, జాతీయ కౌన్సిల్ సభ్యులు కుడితాడు బాపురావు, కంతేటి రమాదేవి, సీనియర్ జర్నలిస్టులు పంతాటి రవీందర్, రఘురాం తదితరులు పాల్గొన్నారు.



# అమరవీరులకు ఘనంగా నివాళులు

### సిపిఐ పార్టీ నాయకులు

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**

అబ్దుల్లాపూర్ మెట్టు మండలంలోని ఆర్‌కే నగర్లో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాలను సిపిఐ పార్టీ ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఎగురవేసి, అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ ఆందోజు రవీంద్ర చారన్న , సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకుడు కామ్రేడ్ ముత్యాల యాదిరెడ్డి ప్రధాన అతిథులుగా హాజరై ప్రసంగించారు. రైతాంగ పోరాటం అమరుల త్యాగాలకు నిదర్శనం అని, వారి ఆశయాలను నేటి తరాలు కొనసాగించాల్సిన అవసరం ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బతి లక్ష్మణ్, అబ్దుల్లాపూర్ మెట్టు మండల కార్యదర్శి అజ్మీర హరి సింగ్ నాయక్, ఆర్‌కే నగర్ శాఖ కార్యదర్శి బైరగొని రాజు గౌడ్, సీనియర్ నాయకులు కారంపూడి నరసింహ, సైదులు ముదిరాజ్, సహాయ కార్యదర్శి పేరాల గోపి, ఉప్పలయ్య, శోభన్, బిక్షపతి, రమేష్, శ్రీలత రెడ్డితో పాటు ప్రజలు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై అమరవీరులకు నివాళులు అర్పించారు.

# కమ్యూనిస్టులదే సాయుధ పోరాటం

### ఆత్మ కమిటీ చైర్మన్

### సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు

### నల్లు సుధాకర్ రెడ్డి.

**కురవి, విశాలభారతి:**



కమ్యూనిస్టుల నాయకత్వంలోనే నాటి వీరోచిత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం జరిగిందనేది చరిత్ర చెప్పే వాస్తవమని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు. కురవి మండలంఅయ్యగారిపల్లి గ్రామంలో సిపిఐ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా అమరవీరుల స్థూపం వద్ద అరుణపతకాన్ని ఎగురవేసి, జోహార్లు అర్పించి, సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ నిజాం నిరంకుశపాలన పై, రజాకార్ల అకృత్యాలపై, దొరల దేశ్ముక్ ల దౌర్జన్యాల పై కమ్యూనిస్టుల నాయకత్వంలో కోనసాగి, నాల్గు వేల మంది కార్యకర్తల భలిదానలతో ,10 లక్షల ఎకరాల భూమి పేదలకు పంచి, వేలాది గ్రామాలను భూస్వాముల కబంధహస్తాల నుండి విముక్తం చేసి, నిజాం పాలన అంతానికి చరమ గీతం పాడి, భారత్ లో విలీనం అయ్యే విధంగా పోరాడిన ఘన చరిత్ర కేవలం కమ్యూనిస్టులది మాత్రమే నని, బీజేపీ లాంటి పార్టీలు మసి పూసి మారేడు కాయలు అమ్మెవిధంగా చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేయడాన్ని తెలంగాణ ప్రతి బిడ్డ తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. సిపిఐ సీనియర్ నాయకులు కందుల యాకయ్య అరుణ పతకాన్ని ఎగుర వేయగా, మండల కార్యదర్శి కరణం రాజన్న, సహాయ కార్యదర్శి బుర్ర సమ్మయ్య, బోల్లు వెంకన్న, గజ్జి చంద్రయ్య,కన్నె వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయ మార్కెట్ సమస్యలపై మంత్రి వినతి

### గడ్డి అన్నారం వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలక మధుసూదన్ రెడ్డి

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:** గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీకి సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ, కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి మరియు పాలకవర్గ ప్రతినిధులు రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్, సహకార మరియు చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని శనివారం సాయంత్రం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మార్కెట్ కమిటీ ప్రతినిధులతో పాటు పండ్ల మార్కెట్ ఏజెంట్స్ మరియు హమాలీ అసోసియేషన్ నాయకులు కూడా పాల్గొని తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వారు ప్రతిపాదించిన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి, త్వరితగతిన పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సమాచారం. ఈ సందర్భంగా కార్యక్రమంలో కమిటీ వైస్ చైర్మన్ సి హెచ్. భాస్కర చారి, సభ్యులు బండి మధుసూదన్ రావు, రఘుపతి రెడ్డి, అంజయ్య, నవరాజ్, జైపాల్ రెడ్డి, గణేష్ నాయక్, గోవర్ధన్ రెడ్డి, ఇబ్రహీం, వెంకటేశ్వర్లు గుప్తా తదితరులు హాజరయ్యారు.



# ఉపాధ్యాయులకు సన్మానం

**తొర్రూరు, విశాలభారతి:**

జాతీయ మాల మాహనాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, జాతీయ కార్యదర్శి యశోద భాస్కర్, జిల్లా అధ్యక్షులు చిటిమల్ల మహేష్ ల ఆదేశాల మేరకు మేట (మాల ఎంప్లాయిస్ టీచర్స్ అసోసియేషన్) సభ్యులు పదోన్నతులు, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన ఉపాధ్యాయులకు జాతీయ మాల మహానాడు పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ రాకేష్ ఎనమాల ఆధ్వర్యంలో శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం కల్పించిన పదోన్నతులలో పోలేపల్లి ప్రాథమిక పాఠశాల హెచ్ఎంగా పదోన్నతి పొందిన అనమాల యాకయ్య, స్కూల్ అసిస్టెంట్ తెలుగు పదోన్నతి పొందిన గంపల నవీన్, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు పొందిన అక్కపల్లి కుమారస్వామి, మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను పొందిన బేతమల్ల కృష్ణమూర్తి,సంద్ర రాములు లనును మెటా సభ్యులు, పట్టణ అధ్యక్షుడు అనిల్, కాంతయ్య, లక్ష్మి ప్రసన్న కుమార్ లతో కలిసి సన్మానం చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెటా అధ్యక్షులు బూర్గుల రవి,ప్రధాన కార్యదర్శి ఎనమాల యాకయ్య, కోశాధికారి బూర్గుల యాకమధు, గౌరవ అధ్యక్షులు సిహెచ్ దర్గయ్య,పూర్వ అధ్యక్షులు పేరం ప్రవీణ్, శ్రీనివాస్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఇకపై అద్దె వసూలు చేయరాదు

### ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**



ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి శనివారం రోజు తన షెడ్యూల్ ప్రకారం అబ్దుల్లాపురమెట్ మండలంలోని జేఎన్ఆర్ఎం కాలనీలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఆయన చేసిన సెన్సేషనల్ స్టేట్‌మెంట్ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఎమ్మెల్యే మల్లెరెడ్డి రంగా రెడ్డి స్పష్టం చేస్తూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న 200 యూనిట లోపు ఉచిత విద్యుత్ పథకం జేఎన్ఆర్ఎం కాలనీ ప్రజలకు వర్తిస్తుందని చెప్పారు. ఈ ఇళు పేదల కోసం ప్రభుత్వం కేటాయించినవని గుర్తుచేశారు. ముఖ్యంగా ఇంద్రమ్మ ఇళ్లు ఇతర ప్రభుత్వ గృహాల్లో అద్దెకు ఉంటున్న కిరాయిదారులపై యజమానులు ఇకపై అద్దె వసూలు చేయరాదని ప్రకటించారు. ఇప్పటివరకు కిరాయిదారులుగా నివసిస్తున్న వారినే లిస్థిర యజమానులుగా పరిగణించనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా ఇకపై యజమానులు వచ్చి అద్దె కోరితే లేదా గొడవలకు దిగితే స్థానిక పోలీసులు చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. కొంతమంది నగరంలో ఉంటూ పేదలకు కేటాయించిన ఇళ్లను అద్దెకు ఇచ్చి అన్యాయం చేస్తూ లాభం పొందుతున్నారని, ఇది సహించరానిది అని మండిపడ్డారు. ఈ ప్రకటనతో జేఎన్ఆర్ఎం కాలనీ, ఇంద్రమ్మ ఇళ్లలో కిరాయిదారులు ఇకపై యజ మానులుగా మారబోతున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్లా పూర్మెట్ మండల ఎంపీడీవో శ్రీవాణి స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## రూ.88.50 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులు

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**

అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధిలో గ్రామాల అభివృద్ధికి సంబంధించిన పలు కార్యక్రమాలను ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి గారు ఈరోజు ప్రారంభించారు. అబ్దుల్లాపూర్ మెట్, కావాడిపల్లి, చిన్న రావిరాల, ఇనామ్ గూడా, మజీద్ పూర్ గ్రామాల్లో మొత్తం రూ. 88 లక్షల 50 వేల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో గ్రామీణ రహదారుల అభివృద్ధి, డ్రైనేజ్ వ్యవస్థల నిర్మాణం, తాగునీటి పైపులైన్‌లు, వీధి దీపాల ఏర్పాటు వంటి మౌలిక సదుపాయాల పనులు ఉన్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ "ప్రతి గ్రామానికి సమగ్ర అభివృద్ధి అందించడమే ప్రభుత్వ లక్ష్యం. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నాం. రాబోయే రోజుల్లో ఇంకా ఎక్కువ నిధులు మంజూరు చేసి మరిన్ని పనులు చేపడతాం" అని పేర్కొన్నారు. స్థానిక ప్రజలు ఈ అభివృద్ధి కార్యక్రమాలను స్వాగతిస్తూ, తమ సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కరాచారి, అబ్దుల్లాపూర్మెట్ మండల రైతు సహకార సంఘం డైరెక్టర్ ముత్యాల రాజశేఖర్, అబ్దుల్లాపూర్మెట్ మండలం వివిధ గ్రామాల మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, మండల అధికారులు ఎంపీడీవో శ్రీవాణి, అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ ఇన్స్పెక్టర్ అశోక్ రెడ్డి,అడ్మిన్ ఎస్ ఐ కర్ణాకర్ రెడ్డి, గ్రామస్థులు భారీగా పాల్గొన్నారు.



# ఉద్యమకారుల హామీల అమలు చేయాలి

### 584 మండలాల పాదయాత్ర అబ్దుల్లాపూర్ మేట్ చేరింది

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**

తెలంగాణ ఉద్యమకారుల పోరం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ఉద్యమకారుల యాత్ర శనివారం అబ్దుల్లాపూర్ మేట్‌కు చేరుకుంది. రాష్ట్రంలోని మొత్తం 584 మండలాల పరిధిలో జరుగుతున్న ఈ యాత్రలో భాగంగా విజయవాడ జాతీయ రహదారి వద్ద యాత్రికులకు ఘన స్వాగతం లభించింది. డాక్టర్ సీమ శ్రీనివాస్ నేతృత్వంలో సాగుతున్న ఈ యాత్రలో పాల్గొన్న నేతలు మాట్లాడుతూ - తెలంగాణ ఉద్యమంలో త్యాగాలు చేసిన ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యమ స్ఫూర్తిని నిలబెట్టుకుని, తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడటానికి ఈ యాత్ర ఒక కొత్త ఊపు తెస్తోందని స్పష్టం చేశారు. అందరి ఐక్యత, సంఘీభావం తెలంగాణ ఉద్యమకారుల పాదయాత్రకు మరింత బలం చేకూర్చిందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గురుజని వెంకటేశం గౌడ్, గుండె రవీందర్, గుండ్ల జంగం గౌడ్, బద్దుల కృష్ణ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నమో యువ రన్ పోస్టర్ ఆవిష్కరణ

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**



భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జరగబోయే "3కే నమో యువ రన్ ఫర్ ఏ డ్రగ్ ఫ్రీ నేషన్ " కు సంబంధించిన పోస్టర్‌ను శనివారం రోజు బషీర్‌బాగ్‌లోని బీజేపీ సిటీ సెంట్రల్ కార్యాలయంలో ఆవిష్కరించారు. సెప్టెంబర్ 21వ తేదీ ఉదయం 7 గంటలకు, డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద, %చీ=% మార్గ్‌లో ఈ రన్ నిర్వహించబడనుంది. "నమో యువ రన్" ద్వారా యువతలో మత్తు పదార్థాల వినియోగం నివారణపై అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్యంగా బీజేపీ నేతలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, "భవిష్యత్ భారత నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలి. మత్తు పదార్థాల నుండి దూరంగా ఉండి దేశాభివృద్ధికి తోడ్పడాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుళ్ల వీరేందర్ గౌడ్, రాష్ట్ర బీజేవైఎం అధ్యక్షుడు కుండే గణేష్, ఎన్. గౌతమ్ రావు, రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎల్ బి నగర్ నియోజకవర్గం పలు డివిజన్ ల కార్పొరేటర్లు,బిజెపి నాయకులు, మహిళా నాయకురాళ్లు, తదితరులు పాల్గొన్నారు.